వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
శనివారం 08, ఫిబ్రవరి 2025 16 పేజీలు



## ఉపాధిహామీ పనుల్లో నిర్లక్ష్యం వహించరాదు

- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

16వ పేజీలో...




## స్థానిక ఎన్నికలకు..
# కౌంట్ డౌన్

- కలెక్టర్లకు సిఎం ఆదేశాలు జారీ
- ఇప్పటికే శిక్షణ తీసుకున్న మాస్టర్ ట్రెయినర్స్
- తెలంగాణలో 2 దఫాలుగా ఎన్నికలు
- సర్పంచ్ ,వార్డు మెంబర్ ల గుర్తులు ఖరారు
- బ్యాలెట్ పేపర్ సర్పంచ్ లకు గులాబీ రంగు, వార్డు సభ్యులకు తెలుపు రంగు

## రెండు రోజుల్లో షెడ్యూల్ విడుదల..?

హన్మకొండ బ్యూరో ప్రభాతవార్త

ఎట్టకేలకు తెలంగాణలో ఎన్నికల నగారా మోగినట్టే. స్థానిక ఎన్నికలకు కౌంట్ డౌన్ మొదలైంది. రెండు రోజుల్లో షెడ్యూల్ విడుదల కా ను న్నట్టు తెలుస్తుంది. ఇప్పటికే జిల్లా కలెక్టర్లకు సీఎం ఆదేశాలు జారీ చేసినట్టు సమాచారం. స్థానిక ఎన్నికల విషయంలో

2లో..

## 30 మంది సిబ్బందికి..
# షోకాజ్ నోటీసులు

- సమయానికి అనుగుణంగా హాజరుకావాలి
-జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

ప్రతీ ఉద్యోగి సమయపాలన తప్పనిసరిగా అనుసరించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు. శుక్రవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మొదటి అంతస్తులో గల సమాచార పౌరసంబంధాలశాఖ, విద్యాశాఖ, ఉద్యాన వనశాఖ, పంచాయతీశాఖ, మత్స్యశాఖ, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమశాఖ, పట్టణ ప్రణాళికశాఖ, సహకార శాఖ, చేనేత

16వ పేజీలో...



## గురుకులం విద్యార్థులకు అస్వస్థత



15వ పేజీలో...

- తిన్న ఆహారం వికటించి విరేచనాలు
- గూడూరు సిహెచ్‌సిలో చికిత్స
- ఎమెల్యే, ఎమ్మెల్సీ సహా పలువురి పరామర్శ
- అప్రమత్తమైన అధికార యంత్రాంగం
- గురుకులంలో ప్రత్యేక వైద్యశిబిరం

## మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలి

మహబూబాబాద్ : ఫిబ్రవరి 7,ప్రభాతవార్త:

వసతిగృహ విద్యార్థులకు ప్రభుత్వం నిర్ధేశించిన మెనూ ప్రకారం భోజనం అందించాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. శుక్రవారం కురవి మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల, ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల లను ఆకస్మికంగా తనిఖీలు చేశారు. విద్యార్థులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.



2లో..

# అమ్మ ఆదర్శ పనుల నిధులు రు.18.74 కోట్లు
# విడుదల చేయాలని సీఎంకు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి లేఖ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



అమ్మ ఆదర్శ పాఠశాలలకు 18.74 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయాలని సీఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి లేఖ రాశారు రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలనే సంకల్పం తో అమ్మ ఆదర్శ పథకం కింద అభివృద్ధి పనులు చేపట్టి విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించడం లో భాగంగా జగిత్యాల జిల్లాలోని 517 ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల పథకం కింద రు.29,44.51 కోట్ల విలువైన పనులు మంజూరు కాగా, పాఠశాలల్లో ఇప్పటికే రు.22,51.46 కోట్ల విలువైన పనులు మహిళా సంఘాల ఆధ్వర్యంలో పాఠశాలల్లో అభివృద్ధి పనులు చేపట్టారు. అభివృద్ధి పనుల నిధులు ఇప్పటికే రు.10.70 కోట్లు విడుదల చేయగా, మరో 18,74.51 కోట్లు విడుదల చేయాల్సి ఉందని లేఖలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పేర్కొన్నారు. జగిత్యాల జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల పథకం కింద చేపట్టిన పనులకు నిధుల విడుదలలో జాప్యం తో మహిళా సంఘాల సభ్యులు ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా నిధులు విడుదల చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరారు.

## జిల్లాలో 5వ రోజు ప్రాక్టికల్ పరీక్షలు ప్రశాంతం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లాలో ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు ఐదవ రోజున ప్రశాంతంగా ముగిసాయి ఉదయం పూట 7 పరీక్ష కేంద్రాల్లో పరీక్షలు జరిగాయి. ఇతర పరీక్షా కేంద్రాలను పరీక్షల కన్వీనర్ బి నారాయణ మరియు జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు ఉదయం పూట జరిగిన ప్రాక్టికల్ పరీక్షలో 246 మంది విద్యార్థులకు గాను 239 విద్యార్థులు హాజరైనారు 7 మంది విద్యార్థులు గైరాజరైనారు మధ్యాహ్నం జరిగిన పరీక్ష లో 241మంది విద్యార్థులకు గాను 233 మంది విద్యార్థులు హాజరైనారు 8మంది విద్యార్థులు గైర్హాజర్ అయినట్లు పరీక్షల కన్వీనర్ శ్రీ నారాయణ తెలియజేశారు

## శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకున్న సిరిసిల్ల సెస్ చైర్మన్ చిక్కాల రామారావు

జగిత్యాల రూరల్ ప్రభాత వార్త:



జగిత్యాల మండలం రూరల్ గ్రామం అంబారిపేట శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో సిరిసిల్ల సెస్ చైర్మన్ చిక్కాల రామారావు ప్రత్యేక పూజలు చేశారు ఆలయ అర్చకులు నరసింహస్వామి ఆలయ స్వామివారి చిత్రపటం తో పాటు శేష వస్త్రంతో ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాద వితరణ చేశారు ఈ కార్యక్రమంలో జగిత్యాల కలెక్టరేట్ కాంట్రాక్టర్ గంద్ర యాదగిరిరావు పాల్గొని ఈనెల 12వ తేదీన ఆలయ 25వ వార్షిక కళ్యాణ మహోత్సవం లో నిర్వహించే అన్నదానానికి .. 10,116 అందజేశారు. ఈ కార్యక్రమంలో కోరుట్లపేట మాజీ సర్పంచ్ సుధాకర్ రావు మాకులూరి జితేందర్ రావు అంబర్పేట మాజీ సర్పంచ్ గంగాధర్ ఆలయ చైర్మన్ మల్లేశం మనోజ్ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి పనుల గూర్చి జితేందర్ రావు వారికి తెలియజేశారు

## అన్య మత ప్ర ప్రచారం నిషేధం

అంబారిపేట గ్రామస్తులంతా ఏకమై అన్యమత ప్రచారం నిషేధం అని బోర్డ్స్

జగిత్యాల రూరల్ ప్రభాత వార్త:




జగిత్యాల మండలంలోని అంబారిపెట్ గ్రామంలో స్వయంభూ గా వెలసిన శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద అన్య మతస్థులకు ప్రవేశం లేదు అని అంబారిపెట్ గ్రామస్తుల, యూత్ సబ్యులు అందరు కలిసి అన్య మతస్థులకు ప్రవేశం లేదు అని బోర్డ్ పెట్టారు ఒకవేళ ఎవరైనా వచ్చి ప్రచారం చేస్తే తగు చరియలు తీసుకోబడును అని తీర్మానం చేసుకున్నారు ఈ కార్యక్రమంలో ప్రజలు అందరు పాల్గొన్నారు

## ఘనంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఊరేగింపు సేవ తోప్రారంభమైన బీర్పూర్ జాతర

ప్రభాత వార్త బీర్పూర్:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రంలోని అతి పెద్ద పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి జాతర బ్రహ్మోత్సవాల ప్రారంభోత్సవం శుక్రవారం రోజు స్వామివారి ఊరేగింపు సేవతో ఘనంగా ప్రారంభం అయినది. 9వ తేదీన జరగబోయే కళ్యాణ్ అర్థం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారు భక్తుల వద్దకు బయలుదేరి వెళ్లినట్టుగా స్వామివారి ఊరేగింపు పల్లకి సేవ బీర్పూర్ గ్రామం గుండా ప్రారంభమై నర్సింహులపల్లి పురవీధుల్లో స్వామివారి పల్లకి సేవను ఘనంగా నిర్వహించారు. స్వామి వారి పల్లకి సేవ ఊరేగింపు సేవలో గ్రామాలలోని భక్తులు భక్తిశ్రద్ధలతో మంగళహారతులతో సంగీత వాయిద్యాలతో అంగరంగ వైభవంగా గ్రామ పురవీధుల గుండా స్వామి వారి ఊరేగింపును ఆలయ సిబ్బంది గ్రామ ప్రజలు భక్తులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీనివాస్, ఎస్సై కుమారస్వామి, ఆలయ సిబ్బంది మరియు మాజీ ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రముఖులు అర్చక సిబ్బంది భక్తులు ప్రజలు పాల్గొన్నారు.

## మెయింటనెన్స్ దృష్ట్యా విద్యుత్ అంతరాయం

జగిత్యాల రూరల్ప్రభాత వార్త:

జగిత్యాల మండలం పలు రూరల్ గ్రామాలలో శనివారం రోజున మధ్యాహ్నం 04.00 గంటల నుండి 05:30 గంటల వరకు 33/11 కేవి పొలాస సబ్ స్టేషన్ 33/11కేవీ పోరండ్ల సబ్స్టేషన్లలో మెయింటనెన్స్ దృష్ట్యా పొలాస పోరండ్ల సబ్ స్టేషన్ పరిదులలోని పొలాస గుల్లపేట అగ్రికల్చర్ కాలేజ్ ఎక్స్ప్రెస్ ఫీడర్ పోరండ్ల కన్నాపూర్ బాలపల్లి కండ్లపల్లి హనుమాజిపేట్ గ్రామాలలో విద్యుత్ సరఫరా నిలిపి వేయబడును కావున విద్యుత్ వినియోగదారులు సహకరించగలరు అని బి సుందర్ ఎఈ. ఓ పి పొలాస తెలిపారు.

## సీనియర్ న్యాయవాది విష్ణుదాస్ శంకర్రావు కుటుంబానికి శాసనసభ్యులు డా. ఎం. సంజయ్ కుమార్ పరామర్శ

జ్యగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది స్వర్గీయ విష్ణుదాస్ శంకర్రావు సతీమణి శ్రీమతి పద్మబాయి బుధవారం మృతి చెందారు. ఈ సందర్భంలో.. జగిత్యాల శాసనసభ్యులు డా. ఎం. సంజయ్ కుమార్ వారి కుటుంబసభ్యులను శుక్రవారం పరామర్శించారు. చిన్న నాటినుండి ఈ కుటుంబంతో ఎంతో సాన్నిహిత్యంగా ఉండేవారమని శాసనసభ్యులు డా. ఎం. సంజయ్ కుమార్ గుర్తుచేసుకున్నారు. వెంట రోటరీ క్లబ్ సభ్యులు మంచాల కృష్ణ, సీనియర్ పాత్రికేయులు సిరిసిల్ల శ్రీనివాస్, దాసు, శ్రీనివాస్, గంగాధర్, తదితరులు ఉన్నారు.

## స్థానిక ఎన్నికలకు కౌంట్ డౌన్

(మొదటి పేజీ తరువాయి..)

మాస్టర్ ట్రైనర్ లకు శిక్షణ ఇచ్చినట్టు తెలుస్తుంది. సర్పంచ్ ,వార్డు సభ్యులకు గుర్తులు ఖరారు చేసినట్టు జిల్లాలో చర్చ నడుస్తుంది. సర్పంచ్ లకు గులాబీ రంగు, వార్డ్ సభ్యులకు తెలుపు రంగు బ్యాలెట్ పత్రాలను పరిశీలనలో ఉన్నాయి. ఇక తెలంగాణలో లోకల్ ఎన్నికలు రెండు గోపాల్ గా జరగనున్నాయి. ఇప్పటికే గ్రామాలలో ఎన్నికలు వేడి ప్రారంభమైంది. ఎలక్షన్ కమిషనర్ నోడల్ అధికారులతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసింది. ఇప్పటికే కుల గాన పూర్తయిన నేపథ్యంలో రిజర్వేషన్ల ప్రక్రియ ఆధారంగా రిజర్వేషన్ కేటగిరీలను కేటాయించారు.. పూర్వ వరంగజిల్లా లో కొత్తగా ఏర్పడ్డ ఆరు జిల్లాల మండలాలు గ్రామాలు.... వరంగల్ జిల్లాలో 13 మండలాలు 180 గ్రామాలు ఉండగా, హనుమకొండ జిల్లాలో 14 మండలాలు 163 రెవెన్యూ గ్రామపంచాయతీలు, జనగామ జిల్లాలో 12 మండలాలు 191 గ్రామపంచాయతీలు, భూపాల్ జిల్లాలో 11 మండలాలు 223 గ్రామపంచాయతీలు కాగా, మహబూబాద్ జిల్లాలో 16 మండలాలు 187 గ్రామపంచాయతీలు, ములుగు జిల్లాలో 9 మండలాలు 174 గ్రామపంచాయతీలు ప్రత్యక్షంగా ఎన్నికలు జరగనున్నాయి. అన్ని గ్రామాలలో గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్లు సర్పంచులు ఎంపీటీసీలు పోటీకి సిద్ధమయ్యారు.

## మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలి

(మొదటి పేజీ తరువాయి..)

విద్యార్థులకు వండిన వంటను తిని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వంట చేసే సిబ్బంది పరిశుభ్రంగా చేతులు కడుక్కొని ఆహార పదార్థాలను సిద్ధం చేయాలన్నారు. స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని, విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలన్నారు. ప్రతి విద్యార్థిని విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రత, మానసిక వికాసం కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించి వారిని గమనిస్తూ అవగాహన కల్పించాలన్నారు. షెడ్యూల్ ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. ప్రతి సబ్జెక్టుల్లో ఎలాంటి సందేహాలు ఉన్నా సమాదానాలు చెబుతూ విద్యా బోధన అందించాలన్నారు. వసతి గృహాల్లో ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా వార్డెన్లు, ప్రిన్సిపాల్స్, ఆర్సిఓలు నిత్యం గమనిస్తూ ఉండాలన్నారు. కలెక్టర్ వెంట అధికారులు ఉన్నారు.

# పోటీ పరీక్షలో వికసించిన మహిళా కుసుమం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) జగిత్యాల. పూర్వ విద్యార్థి 2021 లో డిగ్రీ ముగించుకుని పోటీ పరీక్షల వైపు ప్రయాణం ప్రారంభించిన జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండలం రామ్ లచ్చక్కపేట గ్రామం ఏఎస్సార్ తండాకు చెందినటువంటి గుగ్లవత్ బీమా నాయక్ కుమార్తె గుగ్లావత్ రాజమణి ఈ మధ్యనే జరిగినటువంటి తెలంగాణ గ్రామీణ బ్యాంకు రిక్రూట్మెంట్ లో అసిస్టెంట్ మేనేజర్ గా ఉద్యోగం సాధించి తన పట్టుదల నిరూపించుకుంది. ఈ సందర్భంగా ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కల్వకుంటరామకృష్ణ గారు ఈ ఉద్యోగం సాధించి ఎంతోమందికి స్ఫూర్తినిచ్చినటువంటి గుగ్లావత్ రాజమణి ని అభినందిస్తూ భవిష్యత్తులో ఇంకా ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. తన సాధన వెనక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల జగిత్యాలలో పనిచేసినటువంటి అధ్యాపకుల కృషి మరువలేనిదని ఈ సమయంలో ఆమె గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ ప్రమోద్ కుమార్, చంద్రయ్య, వరప్రసాద్, సంగీతారాణి, తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యతలేని బంగారం అమ్ముతున్న వారిపై చర్యలు తీసుకోవాలి

**-జగిత్యాల లో స్వర్ణకారులు ఆందోళన**

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణంలోని జువెలరీ షాప్ యజమానులు స్వర్ణకారులను ప్రజలను మోసం చేస్తూ నాణ్యతలేని బిస్కెట్ బంగారం అమ్ముతున్నారని, వారి పై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని పట్టణ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో మార్కెట్ స్వర్ణకార వీధిలో దుకాణాలు బంద్ చేసి ఆందోళన నిర్వహించారు.

# శ్రీముత్యాలమ్మ వారికి 101 బిందెలతో గంగాస్నానం

**-గంగాజలాలు బిందెలతో దేవాలయానికి తీసుకువచ్చిన ఆడపడుచులు**





దుమ్ముగూడెం, ప్రభాతవార్త : శ్రీముత్యాలమ్మ అమ్మవారి జాతర సందర్భంగా జాతర 5వ రోజు శుక్రవారం అమ్మవారికి 101 బిందెలతో గంగాస్నానం క్రతువును నిర్వహించారు. దుమ్ముగూడెం గ్రామంలో తరతరాలుగా వెలసిన శ్రీముత్యాలమ్మ అమ్మవారి 23వ జాతర మహోత్సవాలు ఈ నెల 3వ తేదీ నుంచి ప్రారంభమై అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ నెల 11వ తేదీ వరకు 9 రోజుల పాటు జాతరను నిర్వహించేందుకు ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లను చేసింది. శుక్రవారం ఉదయం దుమ్ముగూడెం గ్రామంలోని ఆడపడుచులంతా పుణ్యస్నానాలు ఆచరించి గంగా జలాలను బిందెలతో దేవాలయానికి తీసుకుని వచ్చి దేవాలయ ప్రాంగణంలో అమ్మవారు వెలసి ఉన్న వేప, రాగిచెట్టు వద్ద జలాభిషేకం చేయించారు. ఈ కార్యక్రమంలో అనేకమంది మహిళా భక్తులు పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించారు. దేవాలయానికి గంగాజలాలను తీసుకువచ్చిన ఆడపడుచులకు దేవస్థానం ఆధ్వర్యంలో ఆడపడుచులకు తాంబూలాలను అందించారు. శుక్రవారం ఉదయం అమ్మవారికి నూతన పట్టువస్త్రాలు, ఉదయం లక్ష్మీనగరం గ్రామానికి చెందిన మండా రఘు కుటుంబసభ్యులు ఇచ్చిన పట్టుచీర పూలమాలలతో అమ్మవారిని అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం అలంకరణలో తిరుపతి పట్టణానికి చెందిన గోవిందోల అమర్నాథ్, భాగ్యలక్ష్మి దంపతులు, వాళ్ల కుటుంబసభ్యులు ఇచ్చిన పట్టుచీర, పూలమాలలతో అమ్మవారిని అలంకరించి పూజలు నిర్వహించారు. సాయంత్రం భద్రాచలం పట్టణానికి చెందిన గోర్సా నాగరాజు, వాణి దంపతులు వారి కుటుంబసభ్యులు ఇచ్చిన పట్టుచీర, పూలమాలలతో అమ్మవారిని అలంకరించి పూజలు నిర్వహించారు. జాతర 5వ రోజు భారీ సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించి అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా ఉభయ రాష్ట్రాల్లో ప్రసిద్ధి గాంచిన తాడేపల్లిగూడెం కళాకారులచే గుడ్‌విల్ ఆర్కెస్ట్రా సినీ మ్యూజికల్‌నైట్ ప్రేక్షకులను అలరించింది. దేవాలయానికి వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి భక్తుల కొరకు త్రాగునీరు, మరుగుదొడ్లు, శానిటేషన్ పనులు ఎప్పటికప్పుడు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ చుక్క గణేష్‌రెడ్డి, కమిటీ సభ్యులు, భద్రాచలం ఆర్టీసీ డిపో నుంచి బస్ సర్వీసులను దుమ్ముగూడెం మీదుగా భక్తుల సౌకర్యం ఆర్టీసీ నడుపుతుంది.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : దుమ్ముగూడెం సబ్‌స్టేషన్ మరమ్మత్తుల దృష్ట్యా శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ ఏఈ మోహన్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దుమ్ముగూడెం సబ్‌స్టేషన్‌లో మరమ్మత్తులు చేపట్టనుండడంతో శనివారం ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడుతుందని వినియోగదారులు విద్యుత్ శాఖ సిబ్బందికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# శ్రీముత్యాలమ్మ వారికి భద్రాచలం దేవస్థానం ఈవో ప్రత్యేక పూజలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం గ్రామంలో జరుగుతున్న శ్రీముత్యాలమ్మ అమ్మవారి జాతర సందర్భంగా శుక్రవారం భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఈవో ఎల్.రమాదేవి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయానికి ఈవో రమాదేవికి ముత్యాలమ్మ అమ్మవారి కమిటీ సభ్యులు సాదరంగా ఆహ్వానం పలికి దేవాలయంలోకి తోడ్కొని వెళ్ళారు. అనంతరం ఆమె అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. జాతర సందర్భంగా దేవాలయానికి వచ్చిన ఈవో రమాదేవికి కమిటీ సభ్యులు పసుపు, కుంకుమ, అమ్మవారి చీరను ఆమెకు అందజేశారు. ఇంత పెద్ద జాతర నిర్వహిస్తున్న దేవాలయ కమిటీ సభ్యులకు, గ్రామస్తులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు దేవాలయ కమిటీ సభ్యులు, టీటీడీ హెచ్‌డీపీపీ పిలకా నాగేందర్‌రెడ్డి, పలువురు గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# వైద్యులు సమయపాలన పాటించాలి

**రోగుల పట్ల బాధ్యతగా వ్యవహరించారు**

**ఐటీడీఏ పీవో రాహుల్**

బూర్గంపహాడ్, ఫిబ్రవరి7, ప్రభాతవార్త:



మారుమూల ప్రాంత పీహెచ్సీలలో పనిచేసే డాక్టర్లు సిబ్బంది సమయపాలన పాటించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగుల పట్ల మర్యాదపూర్వకంగా పలకరించి వారికి వైద్య చికిత్సలు అందించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. బూర్గంపహాడ్ మండల పరిధి లోని మోరంపల్లి బంజర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలోని ఓపి ,డెలివరీ, మందులకు సంబంధించిన రికార్డులను పరిశీలించి రోగులకు అందిస్తున్న వైద్య సౌకర్యాల గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావరణం మార్పు వలన వైరల్ జ్వరాలు ప్రబలే అవకాశం ఉన్నందున వైద్య సిబ్బంది సమయపాలన పాటించి ఆసుపత్రికి వచ్చే రోగులకు సరైన వైద్య సౌకర్యం అందించాలని అన్నారు. పీహెచ్సీకి వచ్చే రోగులకు వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించి పీహెచ్ సి లోనే సరి అయిన వైద్యం అందించేలా చూడాలని ఆదేశించారు. రోగనిర్ధారణ పరీక్షల కొరకు బయట ల్యాబ్ లకు ఎవరిని రెఫర్ చేయకూడదని, రోగ నిర్ధారణ పరీక్షలు కూడా పి హెచ్ సి లోనే చేయాలని, ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్ళమని ఎవరిని ప్రోత్సహించకూడదని తెలిపారు .రోగుల పట్ల వైద్య సిబ్బంది దురుసుగా ప్రవర్తించకూడదని, గర్భిణీ స్త్రీల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, సిజేరియన్ ఆపరేషన్ కాకుండా నార్మల్ డెలివరీ అయ్యేలా చూడాలని, నార్మల్ డెలివరీల సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆసుపత్రిలో పాము కాటు, కుక్క కాటు ఇతర జబ్బులకు సంబంధించిన మందులు అందుబాటులో ఉంచుకోవాలని, ఆసుపత్రికి వచ్చే రోగులకు బయట మందులు కొనుగోలు కొరకు ఎవరిని పంపకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ చైతన్య, పీహెచ్సీ డాక్టర్లు సాహితి, మధుబాల,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# భద్రాద్రి రామయ్యకు స్వర్ణకవచలంకరణ

భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త : భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో రామయ్య తండ్రికి శుక్రవారం స్వర్ణకవచాలతో అలంకరణ చేశారు ముందుగా ఆలయ అర్చకులు ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాత సేవ అభిషేకం, ఆరాధన సేవా కాలం తదితర పూజాది కార్యక్రమాలు భక్తి ప్రవత్తుల తో నిర్వహించారు. అనంతరం స్వామివారికి నిత్య కళ్యాణ తంతుని ఘనంగా ఆరంభించారు. బేడ మండపంలో కి నిత్య కళ్యాణమూర్తుని పల్లకిపై తీసుకొని వచ్చి సంప్రదాయ బద్దంగా కళ్యాణం నిర్వహించి భక్తులకు ప్రసాదాలను అందజేశారు.

# రమణీయంగా రామయ్య కళ్యాణం

భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం లో శుక్ర వారం నిత్య కళ్యాణం రమణీయం గా కొనసాగింది. ఆలయ అర్చకులు ఆలయ తలుపులు తెరిచి స్వామి వారికి సుప్రభాత సేవ, అభిషేకం నిర్వహించారు అనంతరం ఆరాధన సేవా కాలం నిత్యబలిహరణ తదితర పూజారి కార్యక్రమాలు యధావిధిగా నిర్వహించారు. అనంతరం స్వామివారికి యజ్ఞోపవీత ధారణ, అమ్మవారికి కంకణ ధారణ యోక్త్రా ధారణ గావించి నిత్య కళ్యాణ ఘట్టాన్ని శాస్త్రోక్తంగా బేడ మండపంలో నిర్వహించారు దీనిలో పదుల సంఖ్యలో దంపతులు పాల్గొని నిత్య కళ్యాణాన్ని జరిపించుకున్నారు. తదుపరి మూలవిరాట్లను దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కళ్యాణంలో పాల్గొన్న భక్తులకు లడ్డూ ప్రసాదాలను అర్చకులు అందజేశారు.

# పంచాయతీల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి

**-గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు గౌరి నాగేశ్వరావు డిమాండ్**

ములకలపల్లి, ఫిబ్రవరి 07 ప్రభాతవార్త: గ్రామ పంచాయతీల్లో నెలకొని ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు గౌరి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం సంఘం ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో అనేక సమస్యలతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గ్రామ పంచాయతీకి వెంటనే నిధులు కేటాయించాలని, పంచాయతీల్లో జరిగిన గ్రామ సభల్లో ప్రకటించిన అర్హులందరికి ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భరోసా, పింఛన్లు, రేషన్ కార్డులు ఇవ్వాలని, అర్హులైన రైతులకు రుణమాఫీ, రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో దశల వారీగా పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. రాజనేని రాజు, సాయి కిరణ్, గౌరి లక్ష్మి, రావుల పుల్లయ్య, కాకర్ల సుధాకర్, భవాని, సమ్మక్క పాల్గొన్నారు.






# పీడీఎస్‌యు రాష్ట్ర కమిటీకి ఎన్నిక

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :







ఈనెల 4,5న భద్రాచలం పట్టణంలో జరిగిన పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర జనరల్ కౌన్సిల్‌లో ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి ఐదుగురు నాయకులు రాష్ట్ర కమిటీలోకి ఎన్నిక కావడం జరిగింది. ఇందులో బి.నరసింహారావు (కె.యు.రీసెర్చ్‌స్కాలర్) రాష్ట్రఉపాధ్యక్షులుగా, అలువాల నరేష్ (ఎమ్మెస్సీ సైకాలజీ, కె.యు)వరంగల్, కావ్య(కె.యు.) బొట్లరాకేష్ (జే.ఎన్.టి.యు.హెచ్) మహబూబాబాద్, పి.అనూష (కె.యు)లు రాష్ట్రకమిటీ సభ్యులుగాఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల, మతాలకతీతంగా దేశంలోని విద్యార్థులందరికీ ఉచిత నాణ్యమైన సమానవిద్య సాధనకోసం, విద్యరంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారంకోసం, ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల రద్దు కోసం, ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణే ధ్యేయంగా, కుల,మత, ఆర్థిక అసమానతలులేని సమానత్వ సమాజ స్థాపనే ధ్యేయంగా పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. దేశానికి ప్రమాదకరంగా మారిన కుల, మతోన్మాద ఫాసిజానికి వ్యతిరేకంగా విద్యార్థి లోకాన్ని చైతన్యవంతం చేస్తామని, విద్యార్థుల్లో ప్రగతిశీల భావజాలాన్ని, శాస్త్రీయ ఆలోచనలను పెంపొందించేందుకు కృషి చేస్తామన్నారు. విశ్వవిద్యాలయాల్లో అడ్మిషన్ పొందిన ప్రతీవిద్యార్థికి హాస్టల్‌వసతి, ప్రతీఒక్క రీసెర్చ్ స్కాలర్‌కు ఫెలోషిప్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. విశ్వవిద్యాలయాల మనుగడను, స్వయం ప్రతిపత్తిని దెబ్బతీస్తున్న మోడీప్రభుత్వ విధానాలపై పెద్దఎత్తున ఉద్యమిస్తామన్నారు. తక్షణమే రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రిని నియమించాలని, విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్లో 30నిధులను, మోడీప్రభుత్వం కేంద్ర బడ్జెట్లో 10నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర కమిటీలోకి ఎన్నిక అయ్యేందుకు సహకరించిన పి.డి.ఎస్.యు. జాతీయనాయకులు పెద్దింటి రామకృష్ణ, నామాలఆజాద్‌లతో పాటు ప్రస్తుతం నూతన రాష్ట్ర అధ్యక్షులు కాంపాటీ పృథ్వీ, ప్రధానకార్యదర్శి ఎస్.అనిల్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# సింగరేణి గిరిజన ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 07 :

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా గిరిజన ఉద్యోగుల సంఘం క్యాలెండర్‌ను శుక్రవారం స్థానిక జీఎం కార్యాలయంలో ఏరియా జీఎం దుర్గం రామచందర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్వోటూ డి. శ్యాం సుందర్,ఏరియా ఇంజనీర్ శ్రీనివాస్, డీజీఎం(పర్సనల్) ఎస్. రమేష్, డీజీఎం(కేసీహెచ్‌పీ) మదన్‌నాయక్, ఎస్టీలైజన్ ఆఫీసర్ ఇస్లావత్ సతీష్‌కుమార్,దశత్, కృష్ణ, హరిలాల్, జగన్, రామదాస్, నాగేందర్, కిరణ్, బాలాజీ, శ్రీహరినాయక్, సురేష్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# కళ్లద్దాలు పంపిణీ

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 07 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా సింగరేణి వైద్య విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని రామాను జవరం, విజయనగరం, బెస్తగూడెం, తిర్లాపురం గ్రామాల్లోని ప్రజలకు కంటి వైద్యపరీకలు నిర్వహించి కంటి ఆపరేషన్లు చేయించి ఏరియా జీఎం దుర్గం రామచందర్ ఉచితంగా కళ్లద్దాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్వోటూ జీఎం డి. శ్యాం సుందర్, ఎంఎన్‌జీ ఓసీ పీవో శ్రీనివాసచారి, డీజీఎం(పర్సనల్) ఎస్. రమేషన, సింగరేణి వైద్యులు డాక్టర్ శేషగిరిరావు, ప్రభుత్వ కంటి వైద్యులు జీ. సంజీవరావు, డీవైపీఎం అవినాస్, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యాచారి, మాజీ సర్పంచ్‌లు సతీష్, కామరాజు తదితరులు పాల్గొన్నారు.

# కూలీ రేట్లు పెంచేలా అధికారులు చొరవ చూపాలి

## సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు మధుసూదన్ రెడ్డి

పినపాక ప్రభాత వార్త, ఫిబ్రవరి 7.



వ్యవసాయ కూలీ రేట్లు పెంచి వారి సమస్యను పరిష్కరించడానికి అధికారులు చొరవ చూపాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపందా) మణుగూరు డివిజన్ కార్యదర్శి,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్. మధుసూదన్ రెడ్డి అధికారులను కోరారు.గతంలో ఇచ్చిన రోజు వారి కూలీలో కోత విధించవద్దని ఏడూళ్ల బయ్యారం, ఎల్సిరెడ్డిపల్లి తదితర గ్రామాల వ్యవసాయ కూలీలు కలిసి స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న ఆందోళనకు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు.ఈ సందర్భంగా శుక్రవారం వ్యవసాయ కూలీల సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు.రోజు కూలీ రేట్లు పెంచాలనే సమస్య పరిష్కరించే నేపథ్యంలో తాసిల్దార్ అద్దంకి నరేష్ కు ఆందోళనలో పాల్గొన్న కూలీలతో కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వ్యవసాయ కూలీలకు రోజు కూలీ 300 రూపాయలు రైతులు చెల్లించే వారని,ఇప్పటి వరకు రైతులు కూలీలు సమన్వయంతో పని చేసుకునేవారని అన్నారు.వేరే గ్రామాల నుండి మరియు వలస ఆదివాసీలను పోటీగా తీసుకొని వచ్చి 250 రూపాయలు మాత్రమే చెల్లిస్తామని అనడంతో స్థానిక వ్యవసాయ కూలీలల్లో తమ ఉపాధి పోతుందని ఆందోళన మొదలైందని అన్నారు.స్థిరస్తీ లేక రెక్కల కష్టం తప్ప వేరే ఉపాధి లేని వ్యవసాయ కూలీలు ఈరోజు ఉన్న నిత్యవసర సరుకుల ధరల దృష్ట్యా 250 రూపాయలతో ఎలా బ్రతుకుతారని అయన ప్రశ్నించారు.ప్రభుత్వ జీవో ప్రకారమే వ్యవసాయ కూలీలకు రోజు కూలీ 385 రూపాయలు చెల్లించాలని చెబుతుందన్నారు. వారు చెల్లిస్తున్న 300 రూపాయలు కూడా తక్కువే అయినప్పటికీ రాజీపడి వ్యవసాయ కూలీలు పనిచేస్తున్నారని అన్నారు.అది కూడా తగ్గించి 250 రూపాయలు మాత్రమే చెల్లిస్తామని అనడం సరి అయింది కాదన్నారు.రైతులకు పంటలకు గిట్టుబాటు ధరలు ఇవ్వకపోతే రైతులు గిట్టుబాటు ధర కోసం ప్రభుత్వంపై పోరాడాలే కానీ వ్యవసాయ కూలీల వేతనాల్లో కోత పెట్టడం సరైనది కాదన్నారు.ఈ విషయం పై రైతులు పునరాలోచన చేయాలన్నారు. వ్యవసాయ కూలీల న్యాయమైన సమస్యను పరిష్కరించడానికి అధికారులు తమ వంతు చొరవ చూపాలని అయన కోరారు.

# బహుమతులు అందించడం అభినందనీయం

## -తెలంగాణ రాష్ట్రహోటల్స్‌అసోషియేషన్ ఈసీ సభ్యులు లక్కం లక్ష్మీనారాయణ

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి07:



మారుమూల ప్రాంతం మణుగూరులో ప్రత్యేకంగా రెస్టారెంట్ పెట్టి ప్రజలకు మంచి రుచికరమైన భోజనం అందజేస్తూ విగ్రాండ్ ఫ్యామిలి రెస్టారెంట్ ఆధ్వర్యంలో బంపర్ లక్కీ డ్రా పేరుతో ఖరీదైన బహుమతులు అందించడం అభినందనీయమని తెలంగాణ రాష్ట్రహోటల్స్ అసోషియేషన్ ఈసీ సభ్యులు, మణుగూరు వేణురెస్టారెంట్ యజమాని లక్కం లక్ష్మీనారాయణ అన్నారు. ఆయన గురువారం రాత్రి మణుగూరు పట్టణంలోని విగ్రాండ్ ఫ్యామిలి రెస్టారెంట్ బంపర్ లక్కీ డ్రా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ లక్కీ డ్రాలో గెలుపొందిన ముగ్గురు విజేతలకు ద్విచక్రవాహనాలు అందజేయడం పట్ల రెస్టారెంట్ యజమాని వందనపు శ్రీనివాసరావుకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ ప్రాంత ప్రజలకు రుచికరమైన భోజనం పెట్టి వారికి లక్కీ డ్రా ద్వారా విలువైన బహుమతులు కూడా ఇవ్వడం ఎంతో సంతోష కరమన్నారు. రాబోయ్యే రోజులు రెస్టారెంట్ మరింత అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, మర్చంట్ అసోషియేషన్ అధ్యక్షులు దోసపాటి నాగేశ్వరరావు, మణుగూరు ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పి.వెంకట్, మార్తి శ్రీనివాసరావు, షాబీర్‌పాష, వాసవిక్లబ్ అధ్యక్షులు మిట్టపల్లి శ్యామ్, విగ్రాండ్ ఫ్యామిలి రెస్టారెంట్ యాజమాని వందనపు శ్రీనివాసరావు, మణుగూరు హోటల్స్ అషోషియేషన్ నాయకులు సామా వెంకటరెడ్డి(మౌనిక) వీరన్న, శీలం వీరహనుమాన్, మణికంఠ శ్రీను, శ్యామ్, కోటేశ్వరరావు, రామకృష్ణ, హోటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎఫ్ఆర్‌వోగా తేజస్విని భాద్యతలు

పినపాక ప్రభాత వార్త, ఫిబ్రవరి 7



మండల పరిధిలోని ఇ బయ్యారం అటవీశాఖ కార్యాలయంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ గా తేజస్విని శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.ఇప్పటి వరకు ఇన్చార్జి ఎఫ్ ఆర్ వో గా మణుగూరు ఎఫ్ఆర్ఓ ఉపేంద్ర విధులు నిర్వహించారు. కొద్దిరోజులు సెలవు పై వెళ్లిన ఆమె మరలా తిరిగి ఇ బయ్యారం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ గా బాధ్యతలు స్వీకరించడం జరిగింది.

# ఎకరాకు రూ 40 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలి

## ప్రతి భూ నిర్వాసితుడికి సింగరేణిలో ఉద్యోగం కల్పించాలి

## భవిష్యత్ కు భద్రత లేకుండా భూములు ఇవ్వడం కుదరదు

## మణుగూరు ఓసి విస్తరణ పై నిర్వాసితుల డిమాండ్స్

పినపాక నియోజకవర్గం,ప్రభాతవార్త, ఫిబ్రవరి 7



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలోని మణుగూరు ఓసి విస్తరణ కోసం సంస్థ తలపెట్టిన భూసేకరణ పై నిర్వాసిత రైతులు తమ గళం వినిపించారు. ఎకరా భూమికి రూ 40 లక్షల నష్ట పరిహారం,ప్రతి నిర్వాసితుడికి సింగరేణి సంస్థ లో ఉద్యోగ అవకాశం కల్పించాలి అంటూ నిర్వాసిత రైతులు భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుమ ముందు తమ డిమాండ్లను ఉంచారు మణుగూరు తాసిల్దార్ కార్యాలయంలో భూ నిర్వాసితులతో ఏర్పాటుచేసిన ఈ ప్రజాభిప్రాయ సేకరణలో భూములు కోల్పోతున్న తిర్లాపురం, రామానుజవరం పంచాయతీ ల మాజీ సర్పంచ్లు నిర్వాసితుల తరఫున ప్రభుత్వం ముందు పలు డిమాండ్లు ఉంచారు. సుమారు 800 ఎకరాలు ప్రయివేట్ భూములు,150 ఎకరాల అటవీ భూములు మణుగూరు ఓసి విస్తరణకోసం భూసేకరణ చేపట్టాల్సి ఉంది. ఓసి విస్తరణ కోసం భూములు త్యాగం చేస్తున్న రైతుల భవిష్యత్ భద్రం గా ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అందుకోసం స్పష్టమైన హామీ,అమలు చేసే విధి విధానాలు లిఖిత పూర్వకంగా ,చట్టబద్ధంగా ఉండాలని రామనుజవారం , తిర్లాపురం మాజీ సర్పంచులు సతీష్, పాయం కామరాజులు భూసేకరణ విభాగం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుమ ను డిమాండ్ చేశారు. ప్రధానంగా భూములు కోల్పోతున్న నిర్వాసితుల్లో గిరిజన గిరిజనేతర భేదం లేకుండా లేకుండా నిర్వాసితులకు కచ్చితంగా సింగరేణిలో ఉద్యోగం ఇవ్వాలన్నారు. 2003 భూ సేకరణ చట్టం పెస చట్టం కచ్చితంగా అమలు చేసి తీరాలని భూములు కోల్పోతున్న గిరిజన రైతులకు ప్రత్యేక రిజర్వేషన్ అమలు చేయాలని కోరారు. రైతుల భవిష్యత్తును ధ్వంసం చేసే ఎటువంటి మోసపూరిత హామీలకు ఒప్పందాలకు నిర్వాసితులు లొంగేది లేదని వారు తమ విధానం స్పష్టం చేశారు.భూములు కొల్పుతున్న గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని,నిర్వాసిత రైతుల పిల్లల విద్య ఉపాధి అవకాశాలలో రిజర్వేషన్ కల్పించాలన్నారు. మితమైన పరిహారం,నిర్వాసిత కుటుంబాల భవిష్యత్ కు సరైన భరోసా అధికారుల నుంచి లభించక పోతే రైతుల తరపున గట్టి ఉద్యమం చేస్తామని మాజీ సర్పంచులు హెచ్చరిక చేశారు. రైతుల తో ముఖాముఖి నిర్వహించిన స్పెషల్ డిప్యూటీ కలెక్టర్,బ హూసేకరణ విభాగం సుమ రైతు డిమాండ్లను ప్రభుత్వం తో చర్చించి న్యాయ బద్దంగా పరిహారం అందించేలా చూస్తామని హామీ ఇచ్చారు.

## సమ్మె నోటీసు ఇచ్చిన తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్

*ఫిబ్రవరి 7, ప్రభాతవార్త బాలసముద్రం :*

ఆర్టీసీ తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్టీసీ యాజమాన్యం కు మరియు లేబర్ కమిషనర్ కు ఆర్టీసీ కార్మికుల సమస్యలపై సమ్మె నోటీసు ఇచ్చామని తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్ ప్రభాతవార్తకు తెలియజేశారు. తమ డిమాండ్ లలో మొదటి డిమాండ్ ఆర్టీసీ ని ప్రభుత్వంలో విలీనం చేయాలని అన్నారు, అలాగే 2021 పిఆర్సి ని ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వేతన సవరణ చేయాలని, 2017



పిఆర్సి బకాయిలను వెంటనే చెల్లించాలని, వెల్ఫేర్ కమిటీలను రద్దుచేసి యూనియన్లను పునరుద్ధరించాలని, ఎలక్ట్రికల్ బస్సులను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, మహిళలకు రాత్రి 8 గంటల లోపు డ్యూటీలు ఉండే విధంగా డిపోల్లో ప్రత్యేక చార్ట్ వేయాలని, రిటైర్మెంట్ అయిన కార్మికులకు లీవ్ ఎన్కాష్మెంట్, 2017 పిఆర్సి ఏరియర్స్, మరియు డిఏరియర్స్ వెంటనే చెల్లించాలని, బ్రెడ్ విన్నెర్స్ స్కీం లో ( కారుణ్య నియమాకల్లో )



జరిగే రిక్రూట్మెంట్లో కన్సల్టెంట్ పే రద్దుచేసి రెగ్యులర్ ఉద్యోగ ప్రాతిపదికతన వేతనాలు చెల్లించాలని, కార్మికులపై యాజమాన్య వేధింపులు మానుకోవాలని తదితర 19 డిమాండ్లతో ఆర్టీసీ యాజమాన్యానికి, మరియు లేబర్ కమిషనర్ కు సమ్మె నోటీస్ ఇచ్చామని హనుమంతు ముదిరాజ్ తెలియజేశారు. ప్రభుత్వం తక్షణమే చర్చలకు పిలిచి సమ్మె ను నివారించి కార్మికుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. లేనిపక్షంలో 14 రోజుల తర్వాత ఏ క్షణంలోనైనా సమ్మెలోకి వెళ్తామని అన్నారు.

## NIT వరంగల్ లో 197075 బ్యాచ్ స్వర్ణోత్సవ వేడుకలు

*ప్రభాతవార్త సుబేదారి:*

నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వరంగల్ లో 197075 బ్యాచ్ స్వర్ణోత్సవ వేడుకలు వి౹గి వరంగల్ లో గురువారం వి౹గిలోని బోస్ హాల్లో ప్రత్యేక స్వాగత కార్యక్రమంతో ప్రారంభమయ్యాయి. ఛినిది వరంగల్లో మా శిక్షణ సౌజన్యంతో జరిగిన పని గురించి ప్రకాశవంతంగా వివరించిన మా ముఖ్య అతిథి ప్రొఫెసర్ డాక్టర్. పాండురంగారావు, ప్రొఫెసర్ శిరీష్ హరి సోనావానే, ప్రొఫెసర్ వేణు వినోద్, ఛినిదిజూ పూర్వ విద్యార్థుల సంఘం సంయుక్త కార్యదర్శి డాక్టర్ రమ హాజరై ప్రసంగించారు. 197075 బ్యాచ్మేట్స్ మరియు వారి జీవిత భాగస్వాములు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని ఆనందించారు. అనంతరం గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్స్ రెండో భాగం గోవాలో జరగనుందని అన్నారు.



## ఆర్టీసీ జేఏసీ ని చర్చలకు పిలిచిన కార్మిక శాఖ

*ఫిబ్రవరి 7, ప్రభాతవార్త బాలసముద్రం*

:ఆర్టీసీ జాయింట్ యాక్షన్ కమిటీని మరియు ఆర్టీసీ యాజమాన్యాన్ని కార్మిక శాఖ చర్చలకు ఆహ్వానించిందని జేఏసీ చైర్మన్ ఈదురు వెంకన్న ప్రభాతవార్తకు తెలియజేశారు. ఈనెల 10న సాయంత్రం నాలుగు గంటలకు చర్చలలో పాల్గొనాలని కార్మిక శాఖ తెలియజేసిందన్నారు. జనవరి 27



ఆర్టీసీ జేఏసీ ఆర్టీసీ యాజమాన్యానికి సమ్మె నోటీసు ఇచ్చిన విషయం తెలిసిందే. జేఏసీ ప్రధాన డిమాండ్లలో ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని, రెండు పీఆర్సీలను వెంటనే అమలు చేయాలని, ఆర్టీసీ యాజ మాన్యం వాడుకున్న కార్మికుల డబ్బులైన సిసిఎస్, పిఎఫ్, ఎస్ ఆర్ బి ఎస్, ఎస్ బి టి డబ్బులను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని, ఎలక్ట్రికల్ బస్సులను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, ఆర్టీసీలో యూనియన్లను అనుమ తించాలని, రిటైర్ అయిన కార్మికుల స్థానంలో వెంటనే రిక్రూట్మెంట్ జరపాలని, అలాగే రిటైర్ అయిన కార్మికుల ఎన్ క్యాష్ మెంట్, డి ఎ ఏరియర్స్, 2017 పిఆర్సి వేతన బకాయిలు తదితర 21 డిమాండ్లతో సమ్మె నోటీసు ఇచ్చామని తెలియజేశారు. చర్చల ద్వారా సమస్యలు పరిష్కారం అవుతాయని ఆర్టీసీ జేఏసీ చైర్మన్ ఈదురు వెంకన్న ఆశాభావం వ్యక్తం చేశారు.

## రవికుమార్‌కు పలువురి పరామర్శ

*గూడూరు, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త*

ఇటీవల పితృ వియోగానికి గురైన రాష్ట్ర వన్యప్రాణుల సంరక్షణ మండలి మాజీ సభ్యుడు, బిఆర్ఎస్‌పార్టీ సీనియర్ నాయకుడు బానోతు రవికుమార్‌ను శుక్రవారం పలువురు ప్రముఖులు, రాజకీయపార్టీల నాయకులు పరామర్శించారు. ఆయన తండ్రి బిచ్చానాయక్ దశదిన కర్మల సందర్భంగా శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరైన వారంతా బిచ్చానాయక్ చిత్రపటం వద్ద శ్రద్ధాంజలి ఘటించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రముఖుల్లో మాజీ ఎంపిలు బోయినపల్లి వినోద్‌కుమార్, మాలోతు కవిత, ప్రొఫెసర్ సీతారాంనాయక్, మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్, మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీనాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యుడు జాటోతు హుసేన్‌నాయక్ తదితరులతో పాటు పలువురు ఆయా పార్టీల ప్రధాన నాయకులు ఉన్నారు.




## ఫుడ్ పాయిజనింగ్‌లపై బిఆర్ఎస్ నేతల ధ్వజం

*గూడూరు, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త*



రాష్ట్రంలో ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే విద్యా సంస్థల్లో ఫుడ్ పాయి జనింగ్ సంఘటనలు చోటు చేసుకుంటున్నాయని బిఆర్ఎస్‌పార్టీకి చెందిన మహబూ బాబాద్ మాజీ ఎంపి మాలోతు కవిత, మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్‌లతో పాటు మహబూబాబాద్ ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావులు ధ్వజమెత్తారు. మండలంలోని దామరవంచ గిరిజన బాలుర గురుకుల విద్యాలయంలో తీసుకున్న ఆహారం వికటించి పలువురు విద్యార్థులు అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే. కాగా వీరు ముగ్గురు వేరువేరుగా గూడూరు ఈ సంఘటనపై స్పందించారు. గురుకులంకు చెందిన నలుగురు విద్యార్థులు చికిత్స పొందుతున్న గూడూరు సిహెచ్‌సిని మాజీ ఎంపి కవిత, మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌లు వేరువేరుగా సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. అదేవిధంగా ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు నేరుగా గురకులాన్నే సందర్శించి అక్కడి విద్యార్థులతో మాట్లాడారు. జరిగిన సంఘటన గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ఇప్పటి వరకు ఈ ప్రభుత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా 50 మంది విద్యార్థులకు పైగా ఫుడ్‌పాయిజనింగ్ వల్ల మృతి చెందారని ఆరోపించారు. అయినప్పటికీ ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడడంలో ప్రభుత్వం విఫలవమైందని విమర్శించారు. గత ప్రభుత్వ హయంలో నాణ్యమైన విద్యతో పాటు నాణ్యమైన ఆహారాన్ని కూడా అందించారన్నారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ కడు దయనీయంగా మారిందని వారు దుయ్యబట్టారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఈ తీరును మార్చుకోవాలని హితవు పలికారు. వారి వెంట ఆ పార్టీ నాయకులు పలువురు పాల్గొన్నారు.

## ఎర్రబెల్లి దయాకర్ రావు నిరంకుశ వైఖరి కి నిరసనగా BRS పార్టీ కి రాజీనామా.

*రాయపర్తి ప్రభాతవార్త జనవరి 7*

కాంగ్రెస్ పార్టీలో నా రాజకీయ ప్రస్థానం మొదలు, మా తండ్రిగార్రైన బిల్లా సంజీవరెడ్డి గారు 40 సంవత్సరాలు సర్పంచిగా కాంగ్రెస్ పార్టీలోనే చేసినారు మా తండ్రి వారసత్వ రాజకీయంతో నేను కూడా కాంగ్రెస్ పార్టీలో 25 సంవత్సరాలు వివిధ దశలలో మండల పార్టీ అధ్యక్షుడు వరకు జిల్లా నాయకుడిగా సేవలందించాను, నాకు ఒక నాయకునితో అనివార్య కారణాల వలన పార్టీ నుంచి బయటికి వచ్చి సైలెంట్ గా ఉండడం జరిగింది. ఈ సమయాన్ని ఆసరాగా చేసుకుని, దయాకర్ రావు మధ్యవర్తితో నాకు రాయబారాన్ని పంపిన గడ్డం పట్టుకుని బ్రతిమిలాడి సుధీర్ రెడ్డి నువ్వు నా తమ్ముడు లాంటివానివి, నేను మంత్రి అయినాక నిన్ను మంత్రి తమ్ముడిగా అలాగే టిఆర్ఎస్ పార్టీలో ఒక మంచి నాయకునిగా, నాతోనే ఎదుగుతావు అని నమ్మబలికి నాకు ఎలాంటి పదవి రాకపోగా చిన్న కార్యకర్తలతో కూడా మాటలనిపించి, అవహేళనకు గురి చేసినారు. దయాకర్ రావు నైజం ఎలాంటిది అంటే అందుతే జుట్టు అందకపోతే కాళ్ళు పట్టుకునే నైజం ఉన్న ఊసరవెల్లి దయాకర్. నన్ను కూడా ఆరు సంవత్సరాలుగా అలగదొక్కుకుంటూ రాజకీయం చేసినాడు. ఈరోజు ఉదయమే దయాకర్ రావు తో నా రాజీనామా విషయం చెప్పాను. ఇప్పుడు సస్పెండ్ అనడం విడ్డురం గా వుంది. త్వరలోనే దయాకర్ రావు అసలైన అవినీతి బయటపెడుతా నా కాళ్ళు మొక్కి పార్టీ లో ఉండమని దయాకర్ రావు బతిమిలాడిన విషయం పార్టీ లో అందరికి తెలుసు. ఇప్పుడే గేమ్ స్టార్ట్ అయింది చూపిస్తా నా తడాకా అంటూ బిల్లా సుధీర్ రెడ్డి గారు మీడియా సమావేశంలో తన ఆవేదన తెలియజేశారు. అలాగే బిల్లా సుధీర్ రెడ్డి గారితో పాటు, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆకుల సురేందర్రావు, ఎండి నయీామ్, పోగులకొండ వేణు, పార్టీకి రాజీనామా చేస్తున్నామని తెలియజేశారు.



# సంచార జాతి కుటుంబం పై దాడి హేయమైన చర్య

**దాడికి పాల్పడ్డ వారిని కఠినంగా శిక్షించాలి**

**సంచార జాతుల ములుగు జిల్లా అధ్యక్షుడు బాణాల రాజ్ కుమార్**



**ములుగు, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :** నిజామాబాదు జిల్లాలో సంచార జాతి కుటుంబం పై దాడిని ఖండిస్తున్న సంచార జాతుల జిల్లా అధ్యక్షులు బాణాల రాజ్ కుమార్ నిజామాబాద్ జిల్లా ఇందల్ వాయి మండలంలోని నల్లవెల్లి గ్రామంలో వీడిసి పేరుతో కొందరు వ్యక్తులు సంచారజాతి కులాల్లో భాగమైన ఒక కులమైన ఓడ్ కులానికి చెందిన కుటుంబంపై దాడి చేసి తీవ్ర దుర్భాషలాడిన వ్యక్తులపై వారి గృహాన్ని ట్రాక్టర్ తో కూల్చి వేసిన వారిపై పోలీసులు తగు చర్య తీసుకోవాల్సిందిగా కోరుచున్నాము. సంచార జాతుల కులాల వారిని తీవ్రంగా భయభ్రాంతులకు గురిచేసి వారిపై దాడి చేసిన వారిని పై కఠినంగా చర్యలు తీసుకోవాల్సిందిగా ములుగు జిల్లా అధ్యక్షులు బాణాల రాజ్ కుమార్ డిమాండ్ చేస్తున్నారు. అసలే సంచారం చేస్తూ ఊరు ఊరు తిరుగుతూ జీవనం కొనసాగిస్తున్న మేము ఒక వద్ద గూడు చూసుకొని నివ సిస్తున్నాము. అలాంటి మాకు ఒక వద్ద గూడు చూసుకుంటూ నివసిస్తున్న మాకు ప్రభుత్వం అండగా ఉండాల్సింది పోయి ప్రభుత్వ అండదండలతో మా నివాసాలను కూల్చివేస్తూ మా పైన దాడి చేస్తూన్న కుడా మా పరిస్థితి ఏమిటని ప్రభుత్వాన్ని మేము అడుగుతున్నాము. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ ఏ విధంగా ఉందో మా సంచార జాతులలో కూడా అత్యంత వెనుకబాటు అయిన మా సంచారజాతుల పైన కూడా అలాంటి ఒక చట్టాన్ని తీసుకురావాల్సిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము. ఇకమీదట మా సంచార జాతి కులాలలో ఏ ఒక్కరి పైన ఏ ఒక్కరి ఇంటి పైన దాడి జరిగిన కూడా మేము ఊరుకునేది లేదని సంచార జాతుల కులాల ములుగు జిల్లా అధ్యక్షులుగా మీ బాణాల రాజ్ కుమార్ డిమాండ్ చేస్తున్నాను. ఇకపై ఇలాంటి దాడులు కానీ మా జాతి బిడ్డల పైన దుర్భాషలాడిన కానీ ప్రభుత్వం పట్టించుకోవాల్సిందిగా కోరుచున్నామని రాజ్ కుమార్ హెచ్చరించారు.

## ఈనెల 23న భూపాలపల్లి లో విశ్వబ్రాహ్మణ వధూవరుల పరిచయ వేదిక

*ములుగు, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :*

తేదీ :06022025 రోజున సాయంత్రం విశ్వకర్మ ఫౌండేషన్ వారి విశ్వబ్రాహ్మణ వధూవరుల ఉచిత వివాహ పరిచయ వేదిక సమావేశం, జయశంకర్ భూపాలపల్లి జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం పెద్దల సహాయ సహకారాలతో, తేదీ :23022025 రోజున ఆదివారం ఉదయం 10:0, నుండి సాయంత్రం:5:0 గంటల వరకు పరిచయ వేదికను, భూపాలపల్లి సంఘమిత్ర డిగ్రీ కళాశాలలో నిర్వహించుటకు గాను నిర్ణయించ నైనది ఈ పరిచయ వేదికలో విశ్వబ్రాహ్మణ బంధు వర్గము అందరూ అధిక సంఖ్యలో పాల్గొని వారి వివాహ జరుగు పిల్లల పేర్లను నమోదు చేసుకోగలరు ఈ కార్యక్రమమును విజయవంతం చేయవలసిందిగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యవర్గ సభ్యులు: శ్రీ రామగిరి సదానంద చారి, శ్రీ కట్ట శంకరమూర్తి గారు, శ్రీ బేతోజు భరత్ కుమార్ చారి, శ్రీ రామగిరి సాంబమూర్తి, శ్రీ



నాగవెల్లి రాజలింగమూర్తి, శ్రీ కట్ట రామచంద్ర మూర్తి, శ్రీ కొండపాక రాజేష్, శ్రీ తంగేళ్ళపల్లి సురేష్, శ్రీ పెల్లి తిరుమల చారి గార్లు, కోరినారు ఈరోజు ఈ కార్యక్రమంలో విశ్వకర్మ రాష్ట్ర ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు: శ్రీ అడ్లూరి రవీంద్ర చారి గారు, వరంగల్ విశ్వబ్రాహ్మణ ఫౌండేషన్ సలహాదారులు శ్రీ రామడుగు షణ్ముఖ చారి గారు, సభ్యులు శ్రీ పొన్నోజు చక్రపాణి గారలు, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు సిద్ధంగా ఉండాలి

**పార్టీ లైన్ లోనే అందరూ పని చేయాలి.**

**నాయకులకు కార్యకర్తలకు మధ్యలో విభేదాలుంటే**

**నా ద్రుష్టికి తీసుకురావాలి.**

**మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క**



**మంగపేట ఫిబ్రవరి7, ప్రభాత వార్త** మంగపేట మండల కేంద్రము లో శుక్రవారం జరిగిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షులు మైల జయరాం రెడ్డి అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు సిద్ధంగా ఉండాలి పార్టీ లైన్ లోనే ప్రతి ఒక్కరూ పని చేయాలని నాయకులకు కార్యకర్తలకు మధ్యలో విభేదాలు ఉంటే నా ద్రుష్టికి తీసుకురావాలిని సీతక్క అన్నారు . కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజల మధ్యలో ఉండాలి ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల మధ్యలోకి తీసుకెళ్లాలి మండల అధ్యక్షులు ముఖ్య నాయకులు కార్యకర్తలకు అందుబాటులో ఉండాలి గ్రామా ల్లో చిన్న చిన్న సమస్యలు ఉంటే కూర్చొని మాట్లాడుకొని పరిష్కరించుకోవాలి కానీ ఎక్కడా మాట్లాడకూడదు పార్టీ కోసం పనిచేసిన వారిని గుండెల్లో పెట్టుకొని చూసుకుంటాం స్థానిక సంస్థల ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేయడం కోసం అందరూ కలిసి సమన్వయంతో పని చేయాలి పార్టీ కోసం కష్టపడే వారికే స్థానిక సంస్థలలో టికెట్లు ఇవ్వడం జరుగుతుంది అని రాష్ట్రాన్ని 10 సంవత్సరాలు పాలించిన బీఆర్ఎస్ పార్టీ ప్రజలకు కొత్త రేషన్ కార్డులు ఇచ్చిన పాపాన పోలేదని ఎద్దేవా చేశారు. భూమి లేని రైతు కూలీలను అధ్వానంగా చూశారని, రూ.కోట్లు ఉన్న ఆసాములకు మాత్రం రైతు బంధు సాయం ఇచ్చారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుపేదల అభ్యున్నతికి దృష్టిలో పెట్టుకుని కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను అమలు చేస్తోందని అన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేస్తుండటంతో బీఆర్ఎస్ నేతలకు కడుపు మంటగా ఉన్నట్లుందని మంత్రి వర్యులు సీతక్క అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు

..ఏఎస్పీ మౌనిక

*చింతపల్లి,7ఫ్రిబ్రవరి,ప్రభాతవార్త:*

చదువులతోపాటు క్రీడల్లో రాణించేవారికి ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ఏఎస్పీ మౌనిక అన్నారు. చింతపల్లి మండల కేంద్రంలో శుక్రవారం గ్రామీణ యువతలో క్రీడాస్ఫూర్తిని నింపేందుకు పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో మిషన్ పరివర్తన్ యువతేజం కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన మండలస్థాయి కబడ్డీ పోటీలను జ్యోతి ప్రజ్వలన చేసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొత్తం 22 కబడ్డీ టీములు ఈ క్రీడల్లో పాల్గొనడం జరిగిందన్నారు. ఈ క్రీడలకు ప్రణవ గ్రూప్‌ఆఫ్ చైర్మన్ బూర్గు రవి జ్ఞాపికలను క్రీడాకారులకు జెర్సీలను అందజేయడం జరిగిందన్నారు. క్రీడలతో మానసిక, శారీరక ఉల్లాసం నెలకొంటుందన్నారు. ప్రతి ఒక్కరూ తమకు ఆసక్తి ఉన్న క్రీడల్లో రాణించేందుకు నిత్య సాధన చేయాలన్నారు. చిన్నతనం నుంచే గెలుపు ఓటమిలను అలవర్చుకుంటే జీవితంలో ఎలాంటి ఒడుదొడుకులు వచ్చినా తట్టుకునే అవకాశం ఉంటుందన్నారు. గెలుపొందిన విజేతలకు సిఐ నవీన్‌కుమార్, చింతపల్లి ఎస్ఐ యాదయ్య బహుమతులను అందజేశారు. ఈ క్రీడలకు సహకరించిన ప్రణవ గ్రూప్ చైర్మన్ బూర్గు రవి, క్రీడాకారులకు ,క్రీడాభిమానులకు, సిఐ, ఎస్ఐలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రమాకాంత్ శర్మ, మండల విద్యాధికారి నీరుడు అంజయ్య, ఎంపడివో సుజాత, వివిధ పాఠశాలల పిడిలు, క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.



**ములుగు వార్త**

## సాధన స్కూల్లో న్యాయ విజ్ఞాన సదస్సు

**విద్యార్థులు న్యాయ విజ్ఞానం కలిగి ఉండాలి**

**మేకల మహేందర్, బానోత్ స్వామి దాస్**



**ములుగు, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :** ములుగు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో ములుగు జిల్లా కేంద్రం లోని సాధన హై స్కూల్ లో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్య క్రమం లో ముఖ్య అతిధిగా చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ గారు పాల్గొని మాట్లాడుతూ, మోటర్ వెహికిల్ చట్టం గురించి, విద్యాహక్కు చట్టం గురించి ,బాల్య వివాహ నిరోధక చట్టాల గురించి ,బాలకర్మికుల చట్టాల గురించి, పిల్లలు బాధ్యతయుతంగా గౌరవ మర్యాదలతో మెలగాలని మరియు ఉచిత న్యాయం గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రాచర్ల రాజ్ కుమార్, ఉపాధ్యాయులు ఇ. శంకరయ్య, బి. ప్రణీత్, ఎం. వేంకట్రాం రెడ్డి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## మడేలయ్యగుడికి దర్వాజ ఏర్పాటు

...వీరమల్ల రాజుగౌడ్



**మర్రిగూడ,7ఫ్రిబ్రవరి,ప్రభాతవార్త:** గట్టుప్పల్ మండలం అంతంపేట గ్రామంలో శుక్రవారం మడేలయ్య గుడికి మండల బిజెపి కిసాన్ మోర్చా అధ్యక్షులు వీరమల్ల రాజుగౌడ్ తన సొంత ఖర్చు 20వేల రూపాయలతో మడేలయ్య గుడికి దర్వాజ ఇప్పించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రజక సంఘం నాయకులు ఆయనకు శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అంతంపేట గ్రామ పెద్దలు, యువజన నాయకులు, మడేలయ్య కుల పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.


## మిషన్ పరివర్తన్ యువతకు ఉత్తేజం



**మర్రిగూడ,7ఫ్రిబ్రవరి,ప్రభాతవార్త:** జిల్లా ఎస్పీ ఆదేశాలమేరకు మండల కేంద్రంలో జెడ్పీ హైస్కూల్లో శుక్రవారం యువతకు కబడ్డీ పోటీలను మర్రిగూడ ఎస్ఐ ఎం.కృష్ణారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ యువతకు చదువుతోపాటు క్రీడలు ఎంతో అవసరమని, క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక ధృఢత్వానికి దోహదపడతాయని, స్నేహభావం పెంపొంది స్తాయన్నారు. మండలంలోని ఆయా గ్రామాల నుండి 11 టీంలు ఈ పోటీలలో పాల్గొన్నాయి. పోటీల నిర్వహణలో భాగంగా చివరిగా ఎరగండ్లపల్లి, కుదాబక్షుపల్లి గ్రామాలకు నేడు ఫైనల్ పోటీలు నిర్వహించ బడ తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేదవతి, రమేష్, ప్రవీణ్, జంగయ్య, నరసింహ, సైదులు, సత్యనారాయణ, అనిల్, యాదయ్య, సందీప్, వినోద్, శిరీష, గీత, తదితరులు పాల్గొన్నారు.

# ముస్తాబైన మేడారం

**గుడి మెలిగిన పూజారులు , 5,50 కోట్లతో పూర్తయిన పనులు,**
**హుండీలను సిద్దంచేసిన దేవాదాయశాఖ , పనులను పరశీలించి**
**కలెక్టర్ దివాకర్ టి ఎస్ ,**
**వచ్చె బుదధవార మే మండె మెలిగె పండుగ**
**అప్రమత్తమైన ఆర్టీసి 9 నుంచి మేడారానికి బస్సులు**
**భద్రతాచర్యలు చేపట్టిన ఎస్పీ శబరీష్**



**తాడ్వాయి ప్రభాతవార్త(07 ఫిబ్రవరి)** మినిమేడారంజాతర నిర్వహనకు సర్వంసిద్ధం చేశారు. కోట్లాదిమంది భక్తులు దేవతలకు మొక్కిన మొక్కుబడులను సమ్మక్క సారలమ్మ ,పగిద్దరాజు( సమ్మక్కభర్త) గోవిందరాజు, జంపన్నలకు దేవతలకు సమర్పించుటకు మేడారం తరలివస్తున్నారు. తెలంగాణా తోపాటు పొరుగురాష్టాలు, పొరుగుదేశాల నుంచికూడపెద్ద ఎత్తున తరలి రానున్నారు. మహజాతర అనంతరం ఆరునెలలకు నిర్వహించె మిని జాతరకు సైతం సుమారుగ 20 నుంచి 50 లక్షల దాకభక్తులు తరలి



వస్తారని అధికారులు పూజారులు అంచనాగ తెలిపారు. వచ్చెబుధవారమె మండె మెలి గె పండు!! మినిజాతరకు ప్రభుత్వంచేసిన నిధులు మంజూరితో పనులన్నీ పూర్తిచేసి సిద్దంగా ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. మాఘశుద్ద పౌర్ణమిని పురస్కరించుకుని,తేది 12,13,14,15 బుధ,గురు,శుక్ర,శని ఈనాలుగు రోజులు జాతర జరుగును. ఈకారమంలో వచ్చే బుధవారమె మండె మెలిగె (గద్దెలు శుబభ్రం)చేసెపండుగను పూజారులు నిర్వహిస్తారు. గద్దెలను సర్వాంగసుందరంగా అలంకరించి మొక్కుబడులను సమర్పించుకుంటారు. ఊరిపొలిమెరల్లొ జ్వజస్తంబాలు (బూరకచెట్లను)నాటిపూజలు చేసి పొరకాయ,కోడిపిల్లలను ఆనకట్టుదెరు. గ్రామదెవతలకు మొక్కుబడులను సమర్పించెదరు. దీంతొమండెమెలిగె పండుగ పూర్తవుతుంది. జాతరప్రదాన ఘట్టంప్రారంబం అవుతుందని పూజారులు తెలిపారు. హైమస్ లైట్లతొ గద్దెలు వెన్నెలవలె వెలిగె!! దేవతల గద్దెలచుట్టు హైమస్ లైట్లను అమర్చెను దేవాదాయశాఖ అధికారులు చేపట్టిన పనులు అబ్బుర పరుసు_్తన్నాయి. ఈ వొ పర్యవేక్షణలొ పనులు పూర్తయినాయి. పున్నమివెన్నెలను తలపించే విధంగా గద్దెలపై కాంతులు విజిమ్ముతున్నాయి. ఎండొమెంట్ ఇన్స్ పెక్టర్ సైతం హుండిలను పరశీలించారు. భక్తులుభారీఎత్తున వస్తున్నందున హుాండీలు కూడాపెద్దఎత్తునె దేవాదాయ అధికారులు ఏర్పాటుచేశారు. క్రాంతి కుమార్ రాజేశ్వరరావు, రఘుపతి, వీరన్న, దనంజయ్య సంపత్,తదితరులు సేవలందించారు. అమ్మవార్లు ఆగమనానికి ఏర్పాట్లు!!

# ఏటూరునాగారం వార్త

## అక్రమ గ్రావెల్ తొలకాలు ఆపాలి

**అఖిలపక్షం ఆధ్వర్యంలో తహశీల్దార్ కి వినతి..**



**వాజేడు ప్రభాత వార్త** మండలం నుండి ఏటూరునాగారం కి ప్రభుత్వ భూమి నుండి గ్రావెల్ ని తవ్వి అక్రమంగా తరలిస్తున్న వారి పై చర్యలు తీసుకొని గ్రావెల్ తొలకాలు నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ అఖిల పక్షం ఆధ్వర్యంలో శుక్రవారం తహశీల్దార్ శ్రీనివాస్ కి వినతి పత్రం అందజేశారు. వాజేడు రెవెన్యూ భూమి లోని 2/6, 14/3, 34/2, 2/5, 1/4 సర్వే నెంబర్ల నుండి గ్రావెల్ తవ్వకొని ఏటూరునాగారం కి తరలించాటాన్ని వారు తీవ్రంగా తప్పుపట్టారు.ప్రభుత్వ భూమి నుండి గ్రావెల్ తరలిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కోరుతున్నారని ఆరోపించారు. గ్రావెల్ తొలకలను నిలుపుదల చేసి అక్రమంగా గ్రావెల్ తవ్వకాలు జరిపిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ తహశీల్దార్ కి వినతి పత్రం ఇచ్చారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్ వర్మ, బి ఆర్ యస్ మండల అధ్యక్షుడు పెనుమల్లు రామకృష్ణ రెడ్డి, సి పి యమ్ పార్టీ మండల కార్యదర్శి కొప్పుల రఘుపతి, నాయకులు జెజ్జరి దామోదర్, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి ఎద్దడితో మండల ప్రజలు గోస

**మండలంలో పనిచేయని చేతిపంపులు,**
**పట్టణాలకే పరిమితమైన అదికారులు**
**ఏజెన్సీలో బాగా పెరిగిన ఎండ ల తీవ్రత**



**తాడ్వాయి ప్రభాతవార్త ౦(7ఫిబ్రవరి)** మండల వ్యాప్తంగా తాగునీటి ఎద్దడి నెలకొంది. ప్రదానంగా కాటాపురంలో అక్కడక్కడ పనిచేయనివి, పనిచేస్తె మురిగినీళ్లవచ్చేవి,తాగునీరు రాకపోతె ఆఫ్రికా ప్రజలు ఇబ్బందులు పడవలసి వస్తుంది. కొన్నవాడల్లొ చేతిపంపు పనిచేయక పోతె గ్రామస్తులు, జి పి సిబ్బంది సాయంతొ కారోబార్ ఆచేతిపంపును మరమ్మత్తుచేసి తాగునీరు వచ్చెవిదంగా కృషిచేస్తున్నారు. మొండ్యాలతోగు, నర్సింగాపురం, దామెర వాయి, బీరెల్లి కామారం ఏరియాలలో చేతి పంపులు పనిచేయక తాగునీళ్ల కోసం గోస పడుతున్నారు. ప్రజలు ఎన్నోదపాలుగా చెప్పిన పట్టించుకునె అధికారులె కరువైనారని ప్రజలు ఆరోపిస్తున్నారు. అదికారులు పట్టణాలకే పరిమితమై గ్రామాలలొ తాగునీటి సమస్యను పక్కనపెట్టారని, జిల్లాపాలనా అధికారులు కూడ నిర్లక్షంగా వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. కాటాపురంలోని ఎస్సీకాలనీ లొ చేతిపంపు పనిచేయలేదు. కారోబార్, మోకానిక్ సత్తిరెడ్డి, జి పి సబ్బంది, సాయంతో ప్రజాప్రతినిధి సేవలంది సాకరించగ చేతిపంపు పనిచేయడంతొ తాగునీరు వచ్చింది. మండల వ్యాప్తంగా తాగునీటి ఎద్దడి బాగానె ఉందని ప్రజలు ప్రజాప్రతినిదులు అంటున్నారు. ఇప్పటికైనా, సంబందిశాఖ అధికారులు పట్టించుకోవాలని కోరుతున్నారు. పనులుచేయలంటె ఎక్కడ కూడ సిబ్బంది ముందుకు రావడం లేదు. జీతభత్యాలు లేక నెలల తరబడి మా కుటుంబాలను పోషించలేక పోతున్నామని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.

## తీరని విషాదం

## కారు రూపంలో మృత్యువు

**గోవిందరావుపేట ప్రభాతవార్త**





ఎన్ని కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్న అధిక స్పీడ్ వల్ల ఎక్కడో కాడ అభం శుభం తెలియని మనుషులు తమ పనులు తాము చేసుకుంటున్నా కూడా ప్రాణాలను వాహనాల రూపంలో కబలుస్తూనే ఉన్నాయి. శుక్రవారం నాడు గోవిందరావుపేట మండలం బుస్సాపూర్ గ్రామంలో కారు బీభత్సం సృష్టించి తన ఇంటి పెరటిలోనే కట్టెలు కొట్టుకుంటున్న కట్ల నర్సిరెడ్డి55, సంవత్సరాలు వయసు ఉన్న వ్యక్తిని కారు ఢీకొనడంతో దుర్మరణం చెందినాడు. శుక్రవారం నాడు చల్వాయి నుండి లక్నవరం సరస్సు కు వెళుతున్న కారు అదుపుతప్పి సాయిబాబా గుడి సమీపంలో ఉన్నఇంట్లోకి దూసుకుపోయింది.ఘటన స్థలంలోనే నర్సిరెడ్డి అక్కడికి అక్కడే మృతి చెందడం చూసినా గ్రామస్తులు ఆగ్రహించి కారు లో ఉన్న నలుగురిని పట్టుకొని గ్రామపంచాయతీలో బంధించి వెంటనే పసర పోలీసులకు ఫిర్యాదు చేసినారు.సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్సై కమలాకర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.పర్యాటక ప్రాంతం వచ్చే వాహనదారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని పసర ఎస్సై కమలాకర్ సూచించారు.

## తునికాకు సేకరణ టెండర్లు పిలవాలి

**టి ఏ జి ఎస్ జిల్లా అధ్యక్షులు దుగ్గి చిరంజీవి .**



**తాడ్వాయి ప్రభాతవార్త (07ఫిబ్రవరి)** గిరిజనులు, పేదలకు తునికాకు సేకరణ ఉపాధిని కల్పిస్తున్నది. ప్రతిఏటా డిసెంబర్, జనవరి నుంచే సేకరణ ప్రక్రియకు సంబంధించిన పనులను అటవీశాఖ మొదలు పెట్టినది, ఆదివాసి గిరిజన జిల్లాసంఘం నాయకుడు దుగ్గిచిరంజీవి ఆరోపించారు. శుక్రవారం తాడ్వాయి మండల కేంద్రంలో విలేకర్లతొ మాట్లాడారు. ఈ ఏడాది మాత్రం అ ప్రక్రియ నత్తనడక ను తలపిస్తున్నది. ఇప్పటిదారా టెండ ర్ల ప్రక్రియనే పూర్తవ్వలేదు. కొమ్మకొట్టుడు (పూనింగ్) ప్రక్రియను మొదలు పెట్టలేదు. దీనితొ ప్రతిగ్రామంలొ ఇంటిల్లిపాదికి అటవిలొ పనులు లభించేవి ఇప్పుటికు ప్రూనింగు చేపట్టలేదు. టెండర్లను పూనింగ్ ప్రక్రియలను సకాలంలోచే పట్టకుంటే లక్షలాది మంది పేదల ఉపాధికి గండి పడే అవకాశముంది. తునికాకు సేకరణ పనుల జాప్యంతో దీనిపై ఆధారపడిన ఆదివాసీలు, గిరిజనులు, గిరిజనేతరులు ఆందోళనలో ఉన్నారు.ఫిబ్రవరి మొదటివారం నడుస్తున్నప్పటికీ, నేటికీ తునికాకు టెండర్లు పూర్తికాలేదు. లక్షలాదిమంది ప్రజల ఉపాధి దెబ్బతినే టట్లున్నది. ఈపాటికె పూసింగ్ పనులు చేపట్టవలసిన అవసరం ఉన్నది. కావున ఎజెన్సీ ప్రాంతాల్లో, తునికాకు దొరికే ప్రాంతాల్లో, తీ కార్మికుల ఉపాధి కోల్పోకుండా తగిన చర్యలు చేపట్టగలరని కోరుతున్నాం. టెండర్లు నిర్వహించకపోతే, మీ ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అయినా సరే నేరుగా ఆకు సేకరించవచ్చు. ఈ రెండిటిలో ఏదో ఒకటి సత్వరమే నిర్ణయం తీసుకొని పది రోజుల్లో ప్రూనింగ్ పనులు ప్రారం భించాలని డిమాండ్ చేశారు.

## మాదిగలకు 11శాతం రిజర్వేషన్ కలిపించాలి

**మంత్రి సీతక్క గారికి వినతి పత్రం.**



**మంగపేట ఫిబ్రవరి7, ప్రభాత వార్త** ఎస్సి వర్గీకరణ లో మాదిగ సామజిక వర్గానికి నాణ్యమైన 11శాతం రిజర్వేషన్ కలిపించాలని ఎం ఆర్పీఎస్ జిల్లా అద్యక్షులు గుగ్గిళ్ల సురేష్ మాదిగ అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి డిమాండ్ చేశారు. వర్గీకరణ నివేదికను ముందుకు తీసుకెల్లె ప్రభుత్వ చర్యలను స్వాగతిస్తున్నాం రెండువేల పదకొండు జనాభా లెక్కల ప్రకారం మాదిగ సామజిక వర్గానికి 11 శాతం రిజర్వేషన్ రావాలి కానీ 9 శాతం ఇచ్చారు ఏ లెక్కన ఇచ్చారు జనాభా ప్రాతిపదికన 1527143 గా ఉన్న మాల సోదర్లకు 5 శాతం రిజర్వేషన్ కలిపించారు ఇదే లెక్కన మాదిగ సామజిక వర్గ ప్రజలు 33.33లక్షమంది ఉన్నందున మాకు 11 శాతం రిజర్వేషన్ రావాలి కదా కానీ 9శాతం ఇచ్చారు ఏ లెక్కన ఇచ్చారు అందరిలో అడ్వాన్స్ గా పంబల కులాన్ని గ్రూప్ ఏ లో చేర్చారు వీరి జనాభా వేయి మంది కాగా వంద మంది ఉద్యోగులు ఉన్నారు డేక్కల కులంలోని రెండు వేల ఐదు వందల యాభై ఎనిమిది మందిలో వీరికి ఒక్క ఉద్యోగం లేదు ఇలాంటి వారు ఉన్న గ్రూప్ లో అడ్వాన్సు గ ఉన్న పంబల కులాన్ని ఎలా చేర్చారు గతం లో తీ గ్రూప్ లోని బుడగ జంగాల జనాభా లక్ష పదకొండు వేల ఏడువండల పదిగా ఉంది వీరిని గ్రూప్ బి లో పెడితే 12శాతం రిజర్వేషన్ దక్కాలి కానీ మాదిగ సామజిక వర్గాన్ని తగ్గించే కుట్రలో భాగంగా వీరిని ప్రత్యేకంగా గ్రూప్ ఏ లో చేర్చారు ప్రభుత్వం వీటినాన్నిటిని సవరించి మాదిగలకు రావలసిన 11 శాతం రిజర్వేషన్ మాకు కలిపించాలని ప్రభుత్వం ను కోరుతున్నాం ఈ కార్యక్రమం లో ఎం ఆర్ పీ ఎస్ మొదటి తరం నాయకులు వెంపెల్లి సమ్మయ్య మాదిగ ఎల్ పీ ముత్యాలు మాదిగ గొనె నగేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ కి అంతరాయం.

**మంగపేట ఫిబ్రవరి7, ప్రభాత వార్త** మంగపేట మండలంలో నేడు విద్యుత్ కి అంతరాయం ఏర్పడనుంది అని ఏఈ తెలిపారు. మంగపేట మండలంలోని కమలాపురం, మల్లూరు, రాజుపేట, విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామలలో శనివారం నాడు విద్యుత్ సబ్ స్టేషన్లో మరమ్మత్తులు ఉన్నాయని అందువలన ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ నిలిపి వేయడం జరుగుతుందని కావున ఆయా గ్రామల ప్రజలు విద్యుత్ అధికా రులకు సంహరించగలరని విద్యుత్ అధికారులు కోరారు.

# కార్పోరేట్లకు కాదు కార్పోరేషన్ల కే విద్యుత్ బస్సులు ఇవ్వాలి

**రాష్ట్ర బడ్జెట్లో 3 నిధులను ఆర్టీసీకి ఇవ్వాలి**

**కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్టీసీలకు ఇవ్వాల్సిన మూలధన పెట్టుబడిని పునరుద్ధరించాలి**

**ఆర్టీసీల రక్షణ కోసం ప్రభుత్వ విధానాల్లో మార్పుల కోసం పోరాటాలకు సిద్ధంకండి**

**ఆర్టీసీ ఎస్ డబ్ల్యూ ఎఫ్ ప్రధాన కార్యదర్శి వి.ఎస్ రావు**

*ఫిబ్రవరి 7, ప్రభాతవార్త బాలసముద్రం :*

కేంద్ర ప్రభుత్వం విద్యుత్ బస్సుల స్కీములలో మార్పులు చేయాలని,కేంద్ర ప్రభుత్వ విద్యుత్ బస్సుల విధానంలో మార్పుల కోసం రాష్ట్ర ప్రభుత్వం పోరాడాలని,తెలంగాణ ఆర్టీసీ నే నేరుగా విద్యుత్ బస్సులను కొని నిర్వహించేందుకు వీలైన విధానాలను రూపొందించాలని,విద్యుత్ బస్సులను కార్పొరేట్లకు కాకుండా కార్పొరేషన్లకు ఇవ్వాలని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ఎస్ డబ్ల్యూ ఎఫ్(సిఐటియు అనుబంధం)ప్రధాన కార్యదర్శి వజ్రాల శ్రీనివాసరావు(విఎస్ రావు)డిమాండ్ చేశారు. శుక్రవారం సాయంత్రం ఖమ్మం బస్ డిపో వద్ద ఎస్ డబ్ల్యూ ఎఫ్ ఖమ్మం రీజనల్ అధ్యక్షులు బాణాల రాంబాబు అధ్యక్షతన "విద్యుత్ బస్సులు ప్రజలు,ఆర్టీసీ" లపై ప్రభావం అనే అంశంపై ఏర్పాటైన బహిరంగ సదస్సు లో వజ్రాల శ్రీనివాసరావు ప్రధాన వక్తగా పాల్గొన్నారు. వజ్రాల శ్రీనివాసరావు మాట్లాడుతూ సాంప్రదాయ ఇంధన ఖర్చులు తగ్గించడం,పర్యావరణ పరిరక్షణ కోసం పథకాలు,ఆర్థిక ప్రోత్సాహకాలతో విద్యుత్ బస్సులను ప్రవేశపెడుతూ ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు ఆర్టీసీలకు ఇవ్వకుండా కేవలం కార్పోరేట్లకు లాభం కలిగించేలా విధానాల రూపొందించారని ఆరోపించారు.దేశంలో 1.4 లక్షల బస్సులు ఆర్టీసీలలో ఉంటే ఆర్టీసీ బస్సుల సంఖ్యను పెంచకుండా విద్యుత్ బస్సుల ద్వారా కార్పోరేట్లకు లాభం కలిగించేందుకు దేశ వ్యాప్తంగా 8 లక్షల విద్యుత్ బస్సులు పెంచాలనే ప్రతిపాదనలను ముందుకు తెచ్చారని, వాస్తవంగా బస్సులు పెరిగితే కొత్త ఉద్యోగాలు వస్తాయి.కానీ విధ్యుత్ బస్సుల వల్ల ఇప్పటికే ఆర్టీసీలలో పనిచేస్తున్న మెకానికులు,డ్రైవర్లు మిగులు సిబ్బంది గా తేల్చబడి వారి ఉద్యోగ భద్రతే ప్రమాదంలో పెడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఒక పక్క దేశంలో విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరించాలనే ఆలోచనలు చేస్తూ మరోపక్క విద్యుత్ బస్సులను ప్రవేశపెట్టడం అంటే సమీప భవిష్యత్తులో ప్రజలపై మరిన్ని ప్రయాణ భారాలు పెరగనున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.చట్ట ప్రకారం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్టీసీ లకు ఇవ్వాల్సిన మూలధన పెట్టుబడిని పునరుద్ధరించాలని, ఆర్టీసీని ప్రజా రవాణా సంస్థగా అంగీకరిస్తూ ఆదాయానికి ఖర్చుకు మధ్య వచ్చే గ్యాప్ ను ప్రభుత్వం రీయంబర్స్ చేయాలని, ఆర్టీసీలే నేరుగా విద్యుత్ బస్సులు కొని నిర్వహించేందుకు అవసరమైన నిధులను ప్రభుత్వాలు ఇవ్వాలని, విద్యుత్ బస్సుల మెయింటినెన్స్ కు అవసరమైన విధంగా ప్రస్తుత గ్యారేజీ సిబ్బందికి ట్రైనింగ్ ఇచ్చి ఉద్యోగ భద్రత కల్పించాలని,ఎం వి యాక్ట్ 2019 లో అవసరమైన మార్పులు చేయాలని,రాష్ట్ర బడ్జెట్ లో మూడు శాతం నిధులను ఆర్టీసీకి కేటాయించాలని,ప్రజల అవసరాల మేరకు బస్సులు పెంచాలని, విద్యుత్ బస్సుల పథకంలో ఇచ్చే సబ్సిడీలు,ఇన్సెంటివులు ప్రోత్సాకాలను ఆర్టీసీలకు వర్తింపచేయాలని, హరితహారం నిధులలో 20 శాతం నిధులను ఆర్టీసీలకు ఇవ్వాలని, నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్ కింద ఆర్టీసీకి సాలీనా 100 కోట్ల రూపాయల నిధులు ఇవ్వాలని,ఆర్టీసీ లకు ఉన్న అప్పులు లోన్ల ను ప్రభుత్వం ఈక్విటీగా మార్పు చేయాలని సదస్సు డిమాండ్ చేస్తుందని,ఆర్టీసీ కార్మికవర్గాన్ని ఐక్యంగా ఉంచడానికి ప్రయత్నించేది,పోరాడే కార్మికులకు అండగా ఉండేది సిఐటియు మాత్రమేనని వి.ఎస్ రావు పేర్కొన్నారు.విద్యుత్ బస్సుల తో ఆర్టీసీ కార్మికులకు ప్రయాణికులకు నష్టదాయకంఎర్రజెండాలు కార్మిక వర్గానికి అంఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి జి ఎస్ నారాయఎస్ డబ్ల్యూ ఎఫ్ ప్రధాన కార్యదర్శి విఎస్ రావు విద్యుత్ బస్సుల మూలంగా కార్మికులకు జరిగే నష్టాల్ని ప్రయాణికులకు పెరిగే భారాలను క్షుణ్ణంగా వివరించారని ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి జి ఎస్ నారాయణ అభినందించారు. ఆయన మాట్లాడుతూ విద్యుత్ బస్సులు పెరిగిన తర్వాత ఆర్టీసీ కార్మికులు మిగులు తేల్చబడతారని ఉద్యోగాలు ప్రమాదంలో పడతాయని ఆందోళన వ్యక్తం చేశారు.ఎర్రజెండాలే కార్మిక వర్గానికి అండ అని ఐక్య పోరాటాలతో కార్మిక వర్గానికి అండగా ఉందామని,విద్యుత్ బస్సుల విధానంపై ఎస్డబ్ల్యుఎఫ్ చేస్తున్న ఆందోళనలను తమ సంఘం బలపరుస్తుందని,మేము కూడా ఆందోళనలకు సిద్ధంగా ఉంటామని పేర్కొన్నారు. స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రీజినల్ కార్యదర్శి పిట్టల సుధాకర్ వందన సమర్పణతో ముగిసిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు అల్లంశెట్టి వెంకటేశ్వర్లు,ఖమ్మం రీజియన్ కార్యనిర్వాక అధ్యక్షులు గుండు మాధవరావు, రీజియన్ ప్రచార కార్యదర్శి తోకల బాబు, నాయకులు పగిళ్లపల్లి నరసింహారావు, బుగ్గవీటి లింగమూర్తి, చింతలచెరువు వెంకటకృష్ణారెడ్డి, తాటి సుధాకర్, సరిత, రామలక్ష్మి, విజయలక్ష్మీ,రేగళ్ల నర్సింహారావు, జిల్లేపల్లి ఉపేంద్రాచారి, ఇమ్మడి వెంకటేశ్వర్లు, బత్తుల నాగేశ్వరరావు, చంద్ర కోటయ్య, తల్లపురెడ్డి చిన్న నర్సిరెడ్డి, వెంకట్రావమ్మ, రాజనాల నాగమల్లేశ్వరరావు, వి.సురేష్, గడ్డం వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.





# సీజనల్ వ్యాదులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-కలుషితమైన నీరు త్రాగవద్దు**

**-దోమతెరలను వినియోగించాలి**

*దుగ్గొండి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త*

గ్రామీణ ప్రాంత ప్రజలు సీజనల్ వ్యాదులపై అప్రమత్తంగా ఉండాలని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్‌రాజ్ అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం ఏఎన్ఎంలకు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ రాబోయే వేసవి కాలంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. దోమలు రాకుండా దోమతెరలు వాడాలన్నారు. గ్రామాల్లో సిబ్బంది గర్భిణీ స్త్రీల నమోదు చేయాలన్నారు. చిన్నపిల్లలకు టీకాలు వేయించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయ్యే విధంగా చేయాలన్నారు. సిబ్బంది సమయ పాలన పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు రాకేష్, భరత్‌కుమార్, వనమాల, ఉషారాణి, సిహెచ్‌వో సలోమి, పిహెచ్ఎన్ మనోజ, సూపర్‌వైజర్ సంధ్యారాణి, ఏఎన్ఎంలు సరస్వతి, పద్మావతి, సునిత, సబిత, కోమల, బుజ్జమ్మ, హెల్త్ అసిస్టెంట్లు రహెమాన్, చాణిక్య తదితరులు పాల్గొన్నారు.

# పొదుపు చేయడం అలవర్చుకోవాలి

*దుగ్గొండి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త*



ఒక నెలలో సంపాదించిన సంపాదనను పొదుపు చేసుకుంటే వృద్ధాప్యంలో ఆనందంగా జీవించవచ్చుని దుగ్గొండి సమితి అధ్యక్షులు మహ్మద్ ఉస్మాన్ అన్నారు. మండలంలోని దేశాయిపల్లి గ్రామంలో శుక్రవారం రాజరాజేశ్వర పురుషుల పొదుపు సంఘం ఆధ్వర్యంలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన తోట మల్లయ్య భార్యకు సామూహిక నిధి పథకం రూ.60వేలు, అభయనిధి పథకం 10వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పురుషుల సంఘం అధ్యక్షుడు కందికొండ రవీందర్, ఉపాధ్యక్షులు తుత్తురు రవీందర్, పాలకవర్గం లింగమూర్తి, పెండ్లి రఘు, రాజు, గూబ రమేష్, ప్రకాష్, గణకులు నల్లబెల్లి సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# తప్పుల తడకగా బీసీ కులగణన

**-ప్రభుత్వం మరోమారు కులగణన నిర్వహించాలి**

**-మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షుడు కస్తూరి రవీందర్**

*నల్లబెల్లి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త*



ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీసీల కులగణన తప్పుడు తడకలా ఉందని రాష్ట్ర ప్రభుత్వం మరోమారు పునరాలోచన చేసి మళ్లీ కుల గణన నిర్వహించి బీసీలకు గతంలో కంటే తగ్గిన 11 శాతాన్ని కలిపి పాదర్శకంగా కుల గణన నిర్వహించాలని మున్నూరుకాపు సంఘం నల్లబెల్లి మండల అధ్యక్షుడు కస్తూరి రవీందర్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సమగ్ర సర్వేలో బయటపడిన బీసీల కులగణన శాతం ఎక్కువగా కనిపించినప్పటికీ నేడు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన కుల గణనలో 11 శాతం బీసీ కులాలు తక్కువ బీసీలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం అవమానపరిచిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ తప్పుల తడకగా ఉన్న కులగణను అసెంబ్లీలో ప్రవేశపెట్టకుండా మరోమారు ప్రతిష్టాత్మకంగా, పాదర్శకంగా బీసీల కులగణన ప్రభుత్వం నిర్వహించి రాష్ట్రంలో ఎక్కువ శాతం ఉన్న బీసీలకు భారత రాజ్యాంగ నిర్మాత డా.బాబాసాహెబ్ అంబేద్కర్ సూచించిన విధంగా అన్ని వర్గాల బీసీలకు సంక్షేమ ఫలాలు అందే వధంగా చూడాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో బీసీ కులాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త ఆందోళన చేపట్టి మా బీసీల హక్కులు సాధించుకుంటామని ఆయన పేర్కొన్నారు.

# బ్రహ్మోత్సవాల నిర్వహణకు తగు ప్రణాళిక



**బచ్చన్నపేట, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** కొడ్వటూరు సిద్దేశ్వర ఆలయ పాలకమండలి ఆధ్వర్యంలో ఆలయ అభివృద్ధికోసం, రాబోయే మహా శివరాత్రికి జరగబోయే స్వామివారి బ్రహ్మోత్సవాల నిర్వహణకై తగు ప్రణాళికలు సిద్ధం చేయనున్నట్లు ఈసందర్భంగా శుక్రవారం నిర్వహించిన పాలకమండలి సమావేశాలో నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి చిందంవంశీ, ముఖ్య అర్చకులు ఓం నమశివాయ, ఆలయ కమిటీ చైర్మన్ ఆముదాల మల్లారెడ్డి, డైరెక్టర్‌లు నిమ్మ కరుణాకర్‌రెడ్డి, బాలభాస్కర్, తిరుపతిరెడ్డి, మంతపురి రాములు, కీసరి రమేష్, సత్యనారాయణ, శివరాములు, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటయ్య, బిక్షపతి, రాజయ్య, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే హామి

*చెన్నారావుపేట, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త*

మండలంలోని కాల్‌నాయక్‌తండా గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హామి ఇచ్చినట్లు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్ తెలిపారు. ఈ మేరకు కాల్‌నాయక్‌తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మండల పార్టీ అధ్యక్షుడు గోపాల్‌నాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా తండాలో నెలకొన్న సమస్యలు చేపట్టాల్సిన అభివృద్ధి సంక్షేమ పథకాలు పలు విషయాలపైన తండావాసులు, ఎమ్మెల్యేకు విన్నవించుకున్నారు. ఇందుకు ఎమ్మెల్యే దొంతి సానుకూలంగా స్పందించి త్వరలోనే గ్రామానికి సీసీ రోడ్లని మంజూరు చేస్తానని హామి ఇచ్చారని గోపాల్‌నాయక్ తెలిపారు. దీంతో తండావాసులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు గోవింద్‌నాయక్, తిరుపతినాయక్, నర్సింహా, భద్రు, రాములు, భద్రు తదితరులు పాల్గొన్నారు.



# నగరంలో భూగర్భ నీటి వనరుల స్థాయి గుర్తించండి

**కేంద్ర ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ అర్బన్ ఎఫైర్స్ అడిషనల్ సెక్రటరీ తారా**

**ఢిల్లీ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహణ...**

**క్యాంపు కార్యాలయం నుండి పాల్గొన్న కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే....**

*వరంగల్ ప్రతినిధి, ప్రభాత వార్త*

గ్రేటర్ వరంగల్ నగరంలో భూగర్భ నీటి వనరుల స్థాయి గుర్తించాలని కేంద్ర ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ అర్బన్ ఎఫైర్స్ (ఏం ఓ హెచ్ యు ఏ) అడిషనల్ సెక్రటరీ తారా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ అధికారులను కోరారు. శుక్రవారం కేంద్ర ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ అర్బన్ ఎఫైర్స్ (ఏం ఓ హెచ్ యు ఏ) ఆధ్వర్యం లో ఢిల్లీ నుండి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే క్యాంప్ కార్యాలయం నుండి పాల్గొన్నారు.ఈ సందర్భం గా అడిషనల్ సెక్రటరీ మాట్లాడుతూ గృహనిర్మాణ,పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఏం ఓ హెచ్ యు ఏ), కేంద్ర ప్రభుత్వ నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ (ఎన్ ఆర్ ఎస్ సి)/ ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో) సంయుక్త సహకారంతో దేశం లో 10 ఎంపిక చేసిన నగరాలైన విజయనగరం, భువనేశ్వర్ ఇటానగర్, బుర్ద్వాన్ కోర్బా, భోపాల్, వరంగల్, ఉన్నావ్, మైసూరు నాగ్పూర్ పట్టణాల్లో అమృత్ 2.0 కింద అక్విఫైర్ సస్టైనబిలిటీ మేనేజ్మెంట్ సిస్టమ్ (ఏ ఎస్ ఎం ఎస్) యొక్క మొదటి దశ ని ఇప్పటికే పూర్తి చేయడం జరిగిందని, నగరం యొక్క ఆధారిత శాస్త్రీయ డేటాబేస్ చొరవ తో అమృత్ నగరాల్లోని పట్టణ, పెరిఅర్బన్ ప్రాంతాల కోసం



అంతరిక్షఆధారిత శాస్త్రీయ డేటాబేస్ను ఏర్పాటు చేయడం జరిగిందని. సమర్థవంతమైన ప్రణాళిక ద్వారా పట్టణ జలాశయాలను సమర్థవంతంగా నిర్వహించడానికి తగిన చర్యలను చేపట్టడం, అమలు చేయడం కోసం నిర్ణయాలు తీసుకోవాలని బల్దియా పబ్లిక్ హెల్త్ కు చెందిన ఇంజనీర్లు అర్బన్ ప్లానర్ల ద్వారా పోర్టల్ ను విస్తృతంగా ఉపయోగించి సమాచారాన్ని నమోదు చేయాలని మంత్రిత్వ శాఖ సూచించడం జరుగుతుందని అన్నారు. ఏం ఓ హెచ్ యు ఏ / ఎన్ ఆర్ ఎస్ సి లు ఎంపిక చేసిన 10 నగరాల కోసం కరపత్రాలను రూపొందించిందని ఇందుకోసం ఆయా నగరాల్లో వెంటనే అవసరమయ్యే భూగర్భ రీఛార్జ్ పాయింట్లను గుర్తించాలని, ఇందుకు సంబంధించిన మ్యాప్లను సిద్ధం చేసుకోవాలని, త్వరలో అమృత్ 2.0 యొక్క పాలో అక్విఫర్ మేనేజ్మెంట్ ప్రోగ్రామ్ కింద గ్రౌండ్ బ్రేకింగ్ నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ ఈ లు రవికుమార్ ,సంతోష్ బాబు ,డి ఈ లు రంగా రావు ,రాజ్ కుమార్ ,కార్తీక్ రెడ్డి పబ్లిక్ హెల్త్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అలుగుబెల్లి నామినేషన్ కు తరలి వెళ్లిన కార్యకర్తలు

*వరంగల్ ప్రతినిధి, ప్రభాత వార్త*

నల్గొండ ఖమ్మం వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి పోటీ చేస్తూ శుక్రవారం నామినేషన్ వేశారు . ఈ నామినేషన్ కార్యక్రమానికి హనుమకొండ ,వరంగల్ జిల్లాల బాధ్యులు ,కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు .నామినేషన్ కు తరలి వెళ్ళిన వారిలో. హన్మకొండ టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు రామాంజనేయులు సత్యనారాయణ ,లక్ష్మయ్య ,శ్రీరామ్, టీఎస్ యుటిఎఫ్ హనుమకొండ ,వరంగల్ జిల్లాల అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులువరంగల్ సిహెచ్ రవీందర్ రాజు, తాటకాయల కుమార్ పెండెం రాజు, సుజన్ ప్రసాదరావు ,ఉపాధ్యక్షులు అజ్మీరా రాజారాం ,జిల్లా కార్యదర్శులు సిఎస్ఆర్ మల్లిక్, రమేష్, రవీందర్ ,లింగారావు ,మోజెస్ చంద్రయ్య ,పాక శ్రీనివాస్ , గుండు కర్ణాకర్ ,మహిళా ఉపాధ్యక్షురాలు జ్యోతి, రేణుక తదితరులు ఉన్నారు .



# హోంగార్డ్ ను సత్కరించిన వరంగల్ సిపి

*వరంగల్ క్రైమ్, ప్రభాత వార్త*

సుదీర్ఘ కాలం వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో హోంగార్డ్ విధులు నిర్వహించి పదవీ విరమణ చేసిన హోం గార్డ్ సుదర్శన్ ను వరంగల్




పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ శుక్రవారం సీపీ కార్యాలయములో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. భవిష్యత్ లో ఆరోగ్య పట్ల శ్రద్ధ వహించాలని సిపి పదవి విరమణ చేసిన హోం గార్డ్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ సురేష్ కుమార్, ఏసీపీ నాగయ్య, ఆర్. ఐ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# నాలుగు నెలలుగా అందని వేతనాలు కుటుంబ పోషణ భారంగా మారింది

**నడికూడ మండల ఆఫీస్ కంప్యూటర్ ఆపరేటర్లు**

*నడకుడ, ఫిబ్రవరి 7,ప్రభాతవార్త :*

నాలుగు నెలలుగా వేతనాలు అందకదా కుటుంబ పోషణ ఇబ్బందిగా మారిందని నడికూడ మండల కార్యాలయం లో పని చేస్తున్న కంప్యూటర్



ఆపరేటర్ లు ఎం ది అసిఫ్,సాగర్ లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా వారు మీడియాకు తెలిపారు... నెలకు ఒక్కొక్కరికి రు. 22750/ చొప్పున వేతనాలు చెల్లిస్తుండగా, నాలుగు ఐదు నెలలుగా సుమారు రూ. లక్ష నుంచి రూ. లక్ష 20 వేల వేతనాలు చెల్లించక పోవడంతో అప్పులు చేయవలసి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తూ జిల్లా అధికారులు స్పందించి వేతనాలు అందేలా చర్యలు తీసుకోవాలని, గ్రీన్ చాలన్ ద్వారా వేతనాలు ఇబ్బంది లేకుండా మంచి ఆలోచనలో ఉన్న ఈ ప్రభుత్వం వేతనాలు ఇప్పించగలరని వారు కోరుతున్నారు.

# రమా భాయ్ అంబేడ్కర్ జయంతి వేడుకలు...

*ప్రభాత వార్త ఎల్కతుర్తి*

మండల కేంద్రములో డా బి ఆర్ అంబేడ్కర్ సతీమణి రామ బాయి అంబేడ్కర్ 127 జయంతి వేడుకలు మండల కేంద్రములో దళిత బహుజన సంఘాలు భవన నిర్మాణ సంఘాల అధ్యక్షులు రెనుకుంట్ల సాంబయ్య ఆధ్వర్యములో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించి వృద్దులకు వికలాంగులకు పండ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ధర్మసామాజ్ పార్టీ జిల్లా కార్యదర్శి బొంకూరి రాజు మాట్లాడుతూ అంబేద్కర్ భార్య అయిన రమాబాయ్ చరిత్ర ఘట్టాలను తిరుగరాయదములో ఆమె వంతు ఉందని రామ బాయి కృషి నన్ను ప్రేరేపించిందని అంబేద్కర్ చాలా చోట్ల ప్రస్తావించారని ఈ సందర్భంగా అన్నారు. బొంకూరి రాజ్ తో పాటు అంబేద్కర్ వాదులు మేకల చేరాలు మారుపాక రవీందర్ కొయ్యాడ సునీత కృష్ణకర్ రేణుకుంట్ల స్వామి వెంకటేష్ సుమన్ స్వామి రావు సొక్కం రాజు ప్రకాష్ మొదలగు వారు పాల్గొన్నారు..



వరంగల్ వార్త

# పన్నులు చెల్లించి నగర అభివృద్ధికి సహకరించండి: బల్దియా అదనపు కమిషనర్ జోనా

**రూ.1109164 పన్ను చెల్లించిన కాసం ఫ్యాషన్స్ యాజమాన్యం.**

*వరంగల్ ప్రతినిధి, ప్రభాత వార్త*

సకాలంలో పన్నులు చెల్లించి నగర అభివృద్ధికి సహకరించాలని బల్దియా అదనపు కమిషనర్ జోనా వరంగల్ నగర ప్రజలకు విజ్ఞప్తి



చేశారు. గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ పరిధి హంటర్ రోడ్ లోగల కాసం ఫ్యాషన్స్ యాజమాన్యం ఆస్తి పన్ను రూ.1109164 పన్ను చెల్లింపు కు చెందిన చెక్ ను సదరు యాజమాన్యం శుక్రవారం అదనపు కమిషనర్ జోనా కు అందజేశారు. ఈ సందర్భ గా అదనపు కమిషనర్ మాట్లాడుతూ నగర పరిధి లోని వివిధ వాణిజ్య సంస్థలు , గృహాలు వారి ప్రాపర్టీ పన్నులు విధి గా సకాలంలో చెల్లించి కార్పొరేషన్ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, రెవెన్యూ అధికారి షెహజాది బేగం, ఆర్ ఐ లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఈసాదార్ అన్నందుకు ఈటల ను నట్టేశారు

**బీసీ లకు 51శాతం రిజర్వేషన్ కల్పించారా..?**

**30 ఏళ్ల ఎస్సీ వర్గీకరణ తుది దశకు చేరింది**

**ప్రతిపక్ష హోదా బీసీలకు కల్పించారా: మంత్రి పొన్నం**

*భీమదేవరపల్లి ఫిబ్రవరి 7 (ప్రభాతవార్త):*

బిఆర్ఎస్ లో ఈటెల ను ఇస్సాదార్ అన్నందుకు గెంటివేశారు మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం రోజున ముదిరాజ్ పెద్దమ్మ తల్లి దేవాలయ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో మంత్రి పొన్నం పాల్గొని ప్రత్యేక పూజలు జరిపిన అనంతరం రాష్ట్ర రాజకీయాలపై వారు మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు 51 శాతం బీసీలకు శాసనసభలో ప్రవేశపెట్టి కేబినెట్లో అమలుపరిచారని బీసీలకు 51 శాతం రిజర్వేషన్ కల్పించారని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో 2018, 2023 ఎన్నికలలో బీసీలను గుర్తించి బీసీ బందు ప్రవేశపెట్టి ఓట్లు దండుకోవడం కోసమే ఆడిన నాటకం అని అన్నారు. అధికారంలో ఉండి అధికారంలో లేనప్పుడు కూడా బీసీలను గుర్తించకుండా పార్టీ అధ్యక్షులు, వర్కింగ్ ప్రెసిడెంట్, ప్రతిపక్ష హోదా లాంటి వాటిలో బీసీలను గౌరవించారని ఎద్దేవా చేశారు. గత 30 ఏళ్ల ఎస్సీ వర్గీకరణ కోసం రిటైర్డ్ జడ్జితో 197 పేజీల నివేదికను రూపొందించి వర్గీకరణ పోరాటానికి తుది దశ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అశోక్ ముఖర్జీ కొలు గురి రాజు ఊస కోయిల ప్రకాష్ ఆదరి రవీందర ఎదులాపురం చిగురాల స్వరూప, దస్తరి కిషోర్, శ్రావణ్, మాచర్ల సదానందం, ముదిరాజ్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు



# సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను జయప్రదంచేయాలి



*జనగామ టౌన్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :*

జనగామ జిల్లాకేంద్రంలోని జరిగే లంబాడి గిరిజనుల ఆరాధ్యదైవం సద్గురు శ్రీశ్రీశ్రీ సంత్‌సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని జనగామ నియోజకవర్గ పరిధిలోని బంజారా లంబాడి నాయకులు డాక్టర్ లకావత్ లక్ష్మీనారాయణ నాయక్ హాస్పిటల్‌లో శుక్రవారం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో రాష్ట్రంలో లంబాడి గిరిజనులు ఎదుర్కొంటున్న అనేక ముఖ్యమైన సమస్యలు పరిష్కారం చేయాలని, ముఖ్యంగా రాష్ట్రంలో లంబాడీలకు మంత్రిపదవి ఇవ్వాలని, జిల్లాకేంద్రంలో బంజారా భవన్ నిర్మాణానికి తక్షణమే ఒకఎకరం స్థలంకేటాయించాలని, అదేవిధంగా సేవలాల్ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని అన్ని డిపార్ట్మెంట్లలో పనిచేస్తున్న లంబాడి బంజారా ఉద్యోగస్తులందరికీ పూర్తిస్థాయిసెలవును కేటాయిస్తూ క్యాలెండర్ ఇయర్‌లో చేర్చాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం నూతనంగా సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాల సందర్భంగా ఉత్సవ కమిటీని ఎన్నుకున్నారు.

**– నూతన ఉత్సవ కమిటీ..:**

నూతన ఉత్సవ కమిటీ సేవాలాల్ జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్‌గా డాక్టర్ లకావత్ లక్ష్మీనారాయణ నాయక్, వైస్‌చైర్మన్‌గా అజ్మీరస్వామి నాయక్, గౌరవ సలహా దారులుగా మూడ్ లక్ష్మణ్‌నాయక్, గుగులోత్ లక్ష్మణ్‌నాయక్, కార్యదర్శిగా రెండోవార్డు మాజీ కౌన్సిలర్ వాంకుడోత్ అనిత, కోశాధికారిగా ధరావత్ శంకర్‌నాయక్, యూత్ అధ్యక్షులుగా కొర్ర రాజేందర్‌నాయక్, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా డాక్టర్ బాలాజీ నాయక్, లకావత్ నరేష్‌నాయక్, ధరావత రమేష్‌నాయక్, బానోత్ జితేందర్‌నాయక్, భూక్యా కోటనాయక్, బానోత్ మహేందర్‌నాయక్, బానోత హరిలాల్ నాయక్, ధర్మ భిక్షంనాయక్, నాగేందర్ నాయక్, దశ్రునాయక్, నవీన్ నాయక్, శంకర్‌నాయక్, భూక్యా చందునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పుల,తరిగొప్పుల, లింగాలఘణపురం


## ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలకు 41మంది విద్యార్థుల గైర్హాజర్

*జనగామ టౌన్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :*

జనగామ జిల్లాలో ఐదవరోజు శుక్రవారం ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలలో మొదటి, రెండవ సెషన్‌లలో భాగంగా మొత్తం 41మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు డీఐఈవో కె.జితేందర్‌రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా శుక్రవారం జరిగిన ప్రాక్టికల్‌పరీక్షలకు జిల్లాలో మొదటిసెషన్‌లో జనరల్ అండ్ ఒకేషనల్ విభాగంలో 298విద్యార్థులకు గాను 22 మంది విద్యార్థులు గైర్హాజరు కాగా పరీక్షలకు 276మంది విద్యార్థులు హాజరయ్యారు. రెండవ సెషన్‌లో జనరల్ అండ్ ఒకేషనల్ విద్యార్థులు 382మంది విద్యార్థులకు గాను 19 మంది విద్యార్థులు గైరాజరు కాగా, 363మంది విద్యార్థులు హాజరయ్యారు. మొత్తం రెండు సెషన్‌లలో కలిపి 680మంది విద్యార్థులకు గాను 41మంది విద్యార్థులు గైర్హాజరు కాగా 639మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని తెలిపారు. ఈసందర్భంగా ప్రాక్టికల్ పరీక్షలను డీఐఈవో కే.జితేందర్‌రెడ్డి, డెక్కు మెంబర్స్ జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్‌లోని ప్రాక్టికల్ సెంటర్ సందర్శించగా, ఫ్లైయింగ్ స్క్వాడ్ జనగామలోని ప్రాక్టికల్ సెంటర్స్‌ని ఆకస్మిక తనిఖీలు చేశారు.

## ఆలయ అభివృద్ధికి రూ.1.06లక్షల విరాళం

*నర్మెట, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :*



నర్మెట మండల కేంద్రంలోని అతిపురాతన శివాలయం శిథిలావస్థకు చేరుకోగా గంగం నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఆలయ పునః నిర్మాణం పనులు చేపట్టారు. కాగా, అభివృద్ధి కోసం దాతలు సునీత–రవి రూ.51వేల 116, దేవలపల్లి కళావతి–రాంరెడ్డి రూ.20వేల116, ఉప్పగల శ్రీహరి కుమారులు శ్రీనివాస్ సంపత్ రూ.20వేల 116, నాయి బ్రాహ్మణ సంఘం రూ.10వేల 116లు, అమ్మపురం గ్రామ నివాసి సలేంద్ర యాదగిరి రూ.5వేల16లు ఆలయ కమిటీ చైర్మన్ గంగాం నరసింహారెడ్డికి శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యదర్శి జెంగిటి అంజయ్య, ప్రజ్ఞాపురం శ్రీధర్, కల్లూరు గణేష్, కొండబాలయ్య, తిరుపతి, బండిఅశోక్, బంక్ అంజయ్య, దేవులపల్లి కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

## జనగామ నుంచి అరుణాచలానికి ప్రత్యేక బస్సు

**జనగామ టౌన్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** జనగామ నుంచి అరుణాచలానికి ప్రత్యేక బస్సు ఏర్పాటుచేసినట్లు జనగామ డిపో మేనేజర్ స్వాతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలియచేశారు. తమిళనాడులో ఘనంగా నిర్వహించే అరుణాచల గిరిప్రదర్శన దర్శనానికి గాను జనగామ డిపో నుంచి ప్రత్యేకంగా బస్సును నడుపుతున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా జనగామ నుంచి పెద్దలకు రూ.4వేలు, పిల్లలకు రూ.2,500 టికెట్ ధరలు నిర్వహించినట్లు ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 10వ తేదీన బయలుదేరి 13వ తేదీన తిరిగి జనగామకు చేరుకుంటుందన్నారు. జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రకటన ద్వారా కోరారు.

## పునః ప్రారంభమైన తెలంగాణ నేతన్నపొదుపు పథకం

*జనగామ టౌన్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :*

తెలంగాణ చేనేత అభయహస్త పథకంలో భాగంగా తెలంగాణ నేతన్న పొదుపు పథకమును రెండేళ్ల కాల వ్యవధికి పునః ప్రారంభించినట్లు చేనేత అండ్ జౌళీశాఖ జనగామ జిల్లా సహాయ సంచాలకులు పి.చౌడేశ్వరి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా చౌడేశ్వరి మాట్లాడుతూ చేనేత వృత్తిలో ఉన్నకార్మికులకు పొదుపు, సాంఘిక భద్రత కల్పించడం పథకం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. సహకార రంగం/సహకారేతర రంగంలో ఉన్నటువంటి చేనేత కార్మికులు, సంబంధిత రంగుల అద్దకం/డిజైనింగ్/వార్పింగ్/వైండింగ్, సైజింగ్ చేసే అనుబంధ కార్మికులకు ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. కార్మికులు 18సంవత్సరాలు పైబడి కనీసం 50చేనేత వృత్తి నుంచి ఆదాయం పొంది ఉండాలన్నారు.ఇందులో భాగంగా ప్రతీచేనేత కార్మికుడు ప్రతీనెల తాను సంపాదించిన వేతనం నుంచి 8శాతం ఆర్‌డీ–1కు జమ చేసుకోవాలన్నారు. తరువాత ప్రభుత్వం నుంచి వచ్చే 16శాతం వేతనాలను సంబంధిత ఆర్‌డీ–2 ఖాతాకు జమ చేయబడునని తెలిపారు. అర్హత కలిగిన చేనేత కార్మికుల కళాకారులు అనుబంధ కార్మికులు దరఖాస్తులను ఈనెల 15లోగా సహాయ సంచాలకులు చేనేత జాళిశాఖ జనగామ కార్యాలయమునకు సమర్పించాలని ప్రకటనలో పేర్కొన్నారు.

## భూమి కొనుగోళ్లు చేసిన విషయంలో ఇద్దరి రిమాండ్

*బచ్చన్నపేట, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :*





మాయమాటలతో భూమి కొనుగోళ్లు చేసిన విషయంలో శుక్రవారం ఇద్దరిని రిమాండ్ చేసినట్లు ఎస్ఐ హమీద్ తెలిపారు. ఈసందర్భంగా మాట్లాడుతూ నాయిని వెంకటేశ్వర్‌రెడ్డి, మేకల సంతోష్‌రెడ్డి, వరాల జంగారెడ్డి, నాయిని శ్రీలత, వరాల సాకేత్‌రెడ్డి అను వ్యక్తులు వరంగల్ నివాసి (ప్రస్తుతం ములుగు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు) పైడాకుల అశోక్ తనకు ఉన్నటువంటి జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం పోచన్నపేట గ్రామంలోగల భూమిని రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. అందుకు డబ్బులకు గాను చెక్కులు ఇచ్చి రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్‌లో మెన్షన్ చేశారు. అలాగే వారు డబ్బులు ముట్టకపోతే నువ్వు డాక్యుమెంట్ కూడా క్యాన్సల్ చేసుకోవచ్చునని అశోక్‌కు నమ్మబలికినారు. కానీ రిజిస్ట్రేషన్ అయిన తరువాత కూడా అశోక్‌కు ఏవిధంగాను డబ్బులు అందలేదు. వాళ్ల మోసాన్ని పసిగట్టిన అశోక్ వారికి పూర్తి భూమి స్వాధీనం ఇవ్వలేదు. దానివల్ల నలుగురు పెద్దమనుషుల సమక్షంలో పంచాయతీ కూడా జరగగా పంచాయతీలో ఇరువురి తరుపున పెద్దమనుషులు వెంకటేశ్వర్‌రెడ్డి, అతని పార్ట్‌నర్స్‌ను పూర్తి డబ్బులు ఇచ్చేవరకు భూమి మీదకు రావద్దని తీర్మానం చేశారు. ఇదిలా ఉండగా వెంకటేశ్వర్‌రెడ్డి, అతని పార్ట్‌నర్ అశోక్ డబ్బులు అడగగా బూతులు తిట్టడం, బెదించడం, చంపేస్తా అని కూడా బెదిరిస్తున్నారని, అందుకే పైడాకుల అశోక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు వెంకటేశ్వర్‌రెడ్డి అతని పార్ట్‌నర్స్‌కు ఎన్నిసార్లు కాల్స్ చేసి వచ్చిమాట్లాడుకోవాలని చెప్పినా రావడం లేదని, శుక్రవారం ఉదయం వెంకటేశ్వర్‌రెడ్డి, జంగారెడ్డిలను పట్టుకొని రిమాండ్‌చేయడం జరిగిందని, మిగతా వారు పరారీలో ఉన్నారు.

## అంగన్వాడీ విద్యార్థులకు ఏకరూప దుస్తులపంపిణీ

*తరిగొప్పుల, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :*



తరిగొప్పుల మండలకేంద్రంలోని ప్రైమరీ పాఠశాలలోని ఒకటవ అంగన్వాడీ కేంద్రంలో పిల్లలందరికీ ఎంపిడిఓ దేవేందర్ రెడ్డి శుక్రవారం ఉచిత యూనిఫామ్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేసేందుకుగాను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సరికొత్తగా పథకాలను అందిస్తున్నాయని, దీనిలో భాగంగానే ఉచిత దుస్తుల పంపిణీ అని, మూడు సంవత్సరాల పిల్లలను అందరిని తల్లిదండ్రులు అంగన్వాడీ కేంద్రాలకు, ప్రిప్రైమరీకి పంపించి మంచి అలవాట్లు, పౌష్టిక ఆహారంతో, చదువు అందుకోవాలని అన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బండి భాగ్యలక్ష్మీ, మండల విద్యాధికారిణి జానకి, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బానోతు రవీందర్, ప్రైమరీ పాఠశాల ఉపాధ్యాయురాలు సుజాత, అంగన్వాడి టీచర్ సంతోష, సిఆర్పి మహాలక్ష్మీ, స్వరూప పాల్గొన్నారు.

## అలరించిన స్వయంపాలన దినోత్సవం

*గూడూరు, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త*



పట్టణంలోని చంద్రుగూడెం ప్రాంతంలో ఉన్న గిరిజన బాలికల ఆశ్రమోన్నత పాఠశాలలో శుక్రవారం స్వయంపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆశ్రమపాఠశాలకు చెందిన సీనియర్ విద్యార్థినులు 42 మంది ఉపాధ్యాయులుగా అవతారమెత్తి తరగతి గదుల్లో పాఠ్యాంశాలు భోధించి తమ ప్రతిభను ప్రదర్శించారు. ఇందులో రాణించిన విద్యార్థినులకు బహుమతులు అందజేసారు. పాఠశాలను అందంగా అలంకరించి పండుగ వాతావరణంలో ఈ వేడుక జరుపుకున్నారు. హెచ్ఎంగా అంగోతు అంజలి, వార్డెన్‌గా ఎల్ అమృత, పిడిగా డి వైశాలి, డిడిగా ఎల్ అశ్విత, ఎటిడిఓగా బి సింధు, ఎసిఎంఓగా సంధ్య అనే విద్యార్థినులు వ్యవహరించి న్యాయనిర్ణేతల మెప్పు పొందారు.

## వివాహ వేడుకల్లో ప్రముఖుల సందడి

*గూడూరు, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త*

మండలంలో పలు చోట్ల శుక్రవారం జరిగిన వివాహ వేడుకల్లో పలువురు ప్రముఖులు పాల్గొని సందడి చేసారు. గూడూరు శివారు కలకత్తతండాలో, మండలంలోని అయోధ్యాపురం గ్రామాల్లో రాజకీయ నాయకుల ఇళ్లల్లో జరిగిన వివాహ వేడుకలకు హాజరైన ప్రముఖులు నూతన వధూవరులను ఆశీర్వదించారు. మహబూబాబాద్, నర్సంపేట ఎమ్మెల్యేలు డాక్టర్ మురళీనాయక్, దొంతి మాధవరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బానోతు శంకర్‌నాయక్, పెద్ది సుదర్శన్‌రెడ్డి, మాజీ ఎంపిలు ప్రొఫెసర్ సీతారాంనాయక్, మాలోతు కవిత, జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యుడు జాటోతు హుసేన్‌నాయక్‌లతో పాటు కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపిలకు చెందిన పలువురు ప్రధాన నాయకులు కూడా ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

## దంపతులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు

చెన్నారావుపేట, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

మండలంలోని అక్కల్‌చెడ గ్రామంలో నూతన వధూవరులను కాంగ్రెస్



నాయకులు ఆశీర్వదించారు. గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకుడు బోనగిరి రాజు- మహిల వివాహ రిసెప్షన్ వేడుకలు శుక్రవారం జరిగాయి. ఇందులో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు పులిచేరు రాజేందర్, మాజీ సర్పంచ్ తూటి పావని రమేష్, లావుడ్య వెంకన్న, బోనగిరి సారయ్య, ముత్యం భద్రయ్య, భూక్య సురేష్, కక్కెర్ల మధు, షర్ఫ్ కయాజ్, ఒంటరి అశోక్, తేజావత్ శివ, బాను ప్రసాద్ పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులకు వృత్తి పన్ను రద్దు చేయాలి

**-బిఆర్‌టియు వరంగల్ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు**

నర్సంపేట, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

మున్సిపాలిటీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల వేతనాల్లో కోత పెడుతున్న ప్రొఫెషనల్ ట్యాక్స్‌ను రద్దు చేయాలని బిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు అన్నారు. మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్(బిఆర్‌టియు అనుబంధ) సంఘం ఆధ్వర్యంలో



నర్సంపేట మున్సిపల్ ఆర్ఐ సంపత్‌కుమార్ శానిటేషన్ ఇన్స్పెక్టర్ నాగరాజులకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా బిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు మాట్లాడుతూ మున్సిపాలిటీలో దళిత, బహుజన, బడుగు, బలహీన వర్గాల కుటుంబాలకు చెందిన కార్మికులు పెద్ద సంఖ్యలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ పద్ధతిలో పనులు చేస్తున్నారని వారి దగ్గర నుండి ప్రొఫెషనల్ టాక్స్ వసూలు చేయడం మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందంగా ఉందని అన్నారు. 15వేల నుండి 20వేల మధ్య వేతనం తీసుకునే కార్మికుడు దగ్గర నుండి నెలకు 150 రూపాయలు, 20వేలకు పైగా తీసుకునే కార్మికుల దగ్గర నుండి నెలకు 200 రూపాయలు చొప్పున వసూలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవోను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యుడు గడ్డం సమ్మయ్య, కార్మికులు గజ్జెల వమేందర్, అలువాల రాజు, మాదాసి ప్రవీణ్, పుట్టపాక రవీందర్, కొల్లూరి రంజిత్, గౌతం, పుష్ప, కర్ణాకర్, తదితరులు పాల్గొన్నారు.

## అరుణోదయ సంస్కృతిక సమాఖ్య రాష్ట్ర నాయకులుగా గుర్రం అజయ్ ఎన్నిక

నర్సంపేట, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

సూర్యాపేటలో రెండో అరుణోదయ సంస్కృతిక సమాఖ్య మహాసభను నిర్వహించగా ఆ మహాసభలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతనంగా రాష్ట్ర నాయకులుగా గుర్రం అజయ్ ఎన్నికైనట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అజయ్ మాట్లాడుతూ కళ కళ కోసం కాదు కళ ప్రజల కోసం... నిత్యం ప్రజలు దోపిడికి గురి అవుతున్న వారిని చైతన్య పరచడంలో అరుణోదయ సంస్కృతిక సమాఖ్య ఎన్నో కళారంగాలను నిర్వహించి పాటల రూపంలో నాటికల రూపంలో గ్రామాల్లోకి వెళ్లి ప్రదర్శనలు చేయడం జరిగింది. పంట పొలాల్లో అమ్మలక్కలు పాటలు పాడుకుంటూ పని కష్టంను మరిచిపోయేవారు. కానీ నేడు సినిమా రంగంలోని పాటలు ప్రైవేటు పాటలు అంటూ ప్రజలని అర్థం లేని పాటలు



పడుతూ మన సంస్కృతిని దూరం చేస్తున్నారు. కానూరి వెంకటేశ్వర్లు రామారావు తమ జీవిత కాలమంతా తమ జీవితం కలకోసమే దారపోసి ప్రజల్ని చైతన్యవంతం చేశారన్నారు. ఇప్పుడు ఉన్న కళాకారులు పేరుకోసం, డబ్బుకోసం కళని అమ్ముకుంటున్నారు. ఎంతో మంది అరుణోదయ సంస్కృతిక సమైక్య కళ రంగంలో పని చేసి అమరులను స్మరించుకొని వారి ఆశయాలను ముందుకు తీసుకువెళ్తామని ఇప్పుడు ఉన్న విష సంస్కృతులకు వ్యతిరేకంగా పోరాడుతానని వారు అన్నారు.

## అమెరికా దుశ్చర్యలపై ప్రధాని మోడి నోరు విప్పాలి

నర్సంపేట, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంపు ఉన్నత విద్య కోసం వెళ్లిన భారత విద్యార్థుల అక్రమ వలసలు అంటూ చేస్తున్న దుశ్చర్యలపై భారత ప్రధాని నరేంద్రమోడి నోరు విప్పాలని సిపిఐ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలోని మేరు సంఘం భవనంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల




సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వాలు ఉన్నత విద్య కోసం భారత దేశం అమెరికాతో స్నేహ సంబంధాలు కలిగి ఉందని కానీ డోనాల్డ్ ట్రంప్ వచ్చినంక అక్రమ వలసలు అంటూ విద్యార్థులకు సంకెళ్లు వేస్తూ కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం సరైనది కాదన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణ అమలు కోసం తీర్మానం పెట్టి అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీసీ కులగణన సరిగ్గా జరగలేదని సర్వే నిష్పక్షపాతంగా దాపరికం ఉండకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు.

– అనంతరం పట్టణంలోని మాదన్నపేట రోడ్డులో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో 8 సంవత్సరాల క్రితం వేసిన గుడిసెవాసుల కాలనిని సందర్శించి గుడిసె వాసులకు మౌళిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు.

## వెంకటేశ్వరస్వామి ఆలయ పూనర్నిర్మాణానికి శంకుస్థాపన

నర్సంపేట, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

నర్సంపేట పట్టణంలో చరిత్ర కలిగిన వెంకటేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణానికి శుక్రవారం శంకుస్థాపన జరిగింది. ఆలయ కమిటీ చైర్మన్ ఎర్ర జగన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. అర్చకులు కృష్ణమాచార్యులు, వెంకటాచార్యులు, మాధవాచార్యులు, రామానుజాచార్యులు గ్రానైట్ కలశంతో, కలశాభిషేకంలో జ్యోతిప్రతిమలు వెలిగిస్తూ పసుపు, కుంకుమ, పూలు, పాలు, నెయ్యి, పెరుగు, చక్రకనిక అభిషేకాలతో పూర్వ గర్భగుడి ఎదురుగా 9 ఫీట్ల భూగర్భంలో తాంత్రిక పూజా విధానంలో అలంకరించిన వెండి ప్లేట్లు పలు యంత్రాలతో సిబ్బందించగా భూసమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో పురప్రముఖులు, డా.ఉపేందర్‌రావు, దుబ్బ రమేష్, వేమిశెట్టి శ్రీనివాస్, వీరమనేని వెంకటేశ్వర్రావు, బండారి దామోదర్, శింగిరికొండ రవీందర్, చింతల నిరంజన్, రామగోని సుధాకర్, బాల్నె సర్వేశం, మార్కెట్ కమిటి చైర్మన్ పాలాయి శ్రీనివాస్, మాజీ చైర్మన్ ఎర్ర యాకుబ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ నల్లమనోహర్‌రెడ్డి, తక్కళ్లపల్లి రవీందర్‌రావు, వేముల సాంబయ్యగౌడ్, ఓర్సు తిరుపతి, గోగుల రాణాప్రతాప్‌రెడ్డి, గందం నరేందర్, డా.రాజేంద్రప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.








## రాష్ట్ర స్థాయి శిక్షణ పొందిన విద్యార్థులకు సన్మానం

నర్సంపేట, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ నర్సంపేటకు చెందిన విద్యార్థులు ఎల్‌గొతం బి. అనసూయ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పర్యవేక్షణలో ఉస్మానియా యూనివర్సిటీలో జరిగిన 'ఇంపార్టింగ్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ అండ్ కమ్యూనికేషన్ స్కిల్స్ ఫర్ అండర్ గ్రాడ్యుయేట్ ట్రైబల్ స్టూడెంట్స్ ఫర్



తెలంగాణ' శిక్షణ కార్యక్రమంలో భాగంగా హాజరై విజయవంతంగా ఒక నెల రోజుల రెసిడెన్షియల్ కోర్సు ముగించుకొని వచ్చిన విద్యార్థులను ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఇంగ్లీషు విశ్వభాషగా మారిందని ఆంగ్ల బాష నైపుణ్యాలు సంపాదించడం ద్వారా మెరుగైన ఉపాధి అవకాశాలు పొందుతారని, ఇలాంటి అవకాశాలు చాలా అరుదుగా వస్తుంటాయని వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకొని విద్యార్థులు అంచెలంచెలుగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 33 జిల్లాలోని డిగ్రీ కళాశాలల గిరిజన విద్యార్థులకు తొలిసారిగా నిర్వహించిన ఇంగ్లీషు బాష నైపుణ్య శిక్షణ కార్యక్రమానికి వరంగల్ జిల్లా నుంచి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నర్సంపేట విద్యార్థులు ఎంపికై విజయవంతంగా పూర్తి చేసుకొని వచ్చినందుకు టిఎస్‌కెసి కోఆర్డినేటర్ ఇంగ్లీష్ విభాగం అధిపతి ఎంఎంకే రహిముద్దీన్ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.బైరి సత్యనారాయ, అకాడమీ కోఆర్డినేటర్ డా.కందాల సత్యనారాయణ, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఎస్.కమలాకర్ పాల్గొన్నారు.

## రైతు భరోసా ఎలాంటి ఆంక్షలు లేకుండా అందజేయాలి

నల్లబెల్లి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

రైతు భరోసా డబ్బులను రైతులకు ఎలాంటి ఆంక్షలు లేకుండా అందజేయాలని కోరుతూ తహసీల్దార్ ద్వారా జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు బట్టు సాంబయ్య, బొట్ల నరేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న గత వారం రోజుల నుండి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులకు రైతు భరోసా ఒక ఎకరానికి ఆరువేల చొప్పున వారి వారి రైతుల ఖాతాల్లోకి జమవుతున్న తరుణంలో మండలంలోని వివిధ బ్యాంకు అధికారులు రైతుల ఖాతాలు హోల్డ్ పెట్టి రైతులకు రైతు భరోసా డబ్బులు విత్‌డ్రా చేసుకోకుండా ఆంక్షలు పెట్టడం సరికాదని అన్నారు. ఇట్టి విషయంపై జిల్లా కలెక్టర్ స్పందించి ఎలాంటి షరతులు విధించకుండా రైతు భరోసా డబ్బులు రైతులకు అందజేసి యాసంగి పెట్టుబడికి సహాయం చేయాల్సిందిగా కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో రత్నం, అనిల్, దయాకర్, సురేష్, కృష్ణ, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా కుంబాభిషేక మహోత్సవాలు ప్రారంభం

కాళేశ్వరం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త
కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవాలయంలో మహా కుంబాభిషేక మహోత్సవాలు రంగ రంగ వైభవంగా ప్రారంభం అయినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శుక్రవారం కాళేశ్వర దేవస్థానంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ పర్యటించారు. 9వ తేదీన మహా కుంభాభిషేకం ముగింపు కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చే అవకాశం ఉందని, రద్దీకి తగినట్లు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. శుక్రవారం నుండి ప్రారంభమైన మహా పట్టాభిషేకం మహోత్సవాలు పండితుల మంత్రోచ్చారణల మధ్య అరుదైన ఘట్టానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. శుక్రవారం ప్రారంభమైన మహా పట్టాభిషేకం, కుంభాభిషేక పూజా కార్యక్రమాలు 9వ తేదీ ముగింపు రోజున భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున రద్దీ లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ నేపథ్యంలో గోదావరి ఘాట్ వద్ద స్నాన ఘట్టాలు పరిశీలించిన కలెక్టర్, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రధాన ఏర్పాట్లు:వాహన పార్కింగ్ భక్తుల వాహనాల గోదావరి ఘాట్ వద్దకు



వెళ్లకుండా బారికేడ్లు ఏర్పాటు చేసి కేటాయించిన పార్కింగ్ ప్రత్యేక ప్రాంతాలకు వాహనాలను మళ్లించాలని ఆదేశించారు. పారిశుధ్య కార్యక్రమాలుపారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహణకు 70 మంది పారిశుధ్య కార్మికులతో ప్రత్యేక పరిశుభ్రత చర్యలు చేపట్టినట్లు తెలిపారు. పారిశుద్ధ్య కార్యక్రమాలు పర్యవేక్షణ బాధ్యతలు జిల్లా పంచాయతి అధికారి, డివిజనల్ పంచాయతి అధికారి, ఎంపిడిఓ, ఎంపీవో పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహణకు 4 సెక్టార్లుగా విభజించి పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. రెండు షిఫ్టుల్లో కార్యక్రమాలు చేపట్టేందుకు 4 మంది ఎంపీవోలు పర్యవేక్షణకు.నియమించామని తెలిపారు. ఎప్పటికప్పుడు వ్యర్థాలు తరలింపుకు 2 ట్రాక్టర్ల ఏర్పాటు చేసినట్లు తెలిపారు.మంచినీటి సరఫరా: రెండు ట్యాంకర్ల ద్వారా ఆలయ పరిసర ప్రాంతాల్లో తాగునీటి సౌకర్యం కల్పించామని, అలాగే ప్రధాన కూడళ్లల్లో మంచినీటి సరఫరా చేపట్టినట్లు తెలిపారు. ఆరోగ్య సేవలు:అత్యవసర వైద్య కేంద్రాల ఏర్పాటు ద్వారా ప్రాథమిక చికిత్స కోసం అవసరమైన మందులు సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. వైద్యాధికారులు నిరంతర పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. అత్యవసర వైద్య సేవలకు మహదేవ పూర్ లోని కమ్యూనిటి ఆరోగ్య కేంద్రంలో బెడ్లు కేటాయించినట్లు తెలిపారు. భక్తులు గోదావరిలోకి వెళ్లకుండా నియంత్రణ చేయాలని ఆదేశించారు. నిరంతర గస్తీ ఉండాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనకు తావులేకుండా పటిష్ట పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. నిర్దేశిత ప్రాంతం దాటి భక్తులు గోదావరిలోకి వెళ్లకుండా నియంత్రణ చేయాలని, గజ ఈతగాళ్ళు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. 9వ తేదీన ఆలయ ప్రధాన ద్వారం వద్దకు భక్తులు పెద్ద ఎత్తున వచ్చే అవకాశం ఉందని బారికేడ్లు ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. డిపిఒ నారాయణ రావు, మండల ప్రత్యేక అధికారి వీరభద్రయ్య, ఎంపిడిఒ వెంకటేశ్వర్లు, దేవస్థానం ఈఓ మహేష్, ఇరిగేషన్, ఆర్డబ్ల్యూఎస్ ఇంజినీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మల్హర్ మండలాభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం

## ఎన్నికల హామీలు నెరవేరుస్తాం

## మండల కాంగ్రెస్ నాయకులు

మల్హర్ రావు, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త
మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలో శుక్రవారం మండల కాంగ్రెస్ నాయకులు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం చైర్మన్ దండు రమేష్ మరియు మండల సింగిల్ విండో చైర్మన్ ఇప్ప మొండయ్య మాట్లాడుతూ నిన్న మండల బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ కిషన్ రావుపల్లె నుండి భూపాలపల్లి రహదారి నిర్మాణం ఎప్పుడు పూర్తి చేస్తారని ప్రశ్నించడం విడ్డూరంగా ఉందని 10 సంవత్సరాలు అధికారంలో ఉండి పూర్తి చేయని రోడ్డు గురించి కేవలం 14 నెలల కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శించడం ఏంటని వారు ప్రశ్నించారు. గత పదేళ్ల మీ పార్టీ ప్రభుత్వంలో ఉండి మీరు మీ నాయకుడు మండలాని ఏమి అభివృద్ధి చేశారో వివరించాలని వారు అన్నారు. కేవలం ఐదు కోట్ల రూపాయలతో పూర్తయ్యే రోడ్డు అని మాట్లాడుతున్న నాయకులకు 10 సంవత్సరాలలో ఐదు కోట్లు ఎందుకు కేటాయించలేదో ప్రజలకు సమాధానం చెప్పాలని, మిగులు బడ్జెట్ గా ఉన్న తెలంగాణ



రాష్ట్రాన్ని అధికారంలో ఉన్న 10 సంవత్సరాలలో అప్పుల పాలు చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దుతూ,ఇటు ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ముందుకు సాగుతున్నారని వారు వివరించారు. మంథని నియోజకవర్గ అభివృద్ధి మరియు మల్హర్ మండల అభివృద్ధి కోసం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రత్యేక ప్రణాళిక రూపొందించడం జరిగిందని మల్హర్ మండలాభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని త్వరలోనే తాడిచర్ల భూపాలపల్లి రహదారి పూర్తి చేసి ఎన్నికలలో ఇచ్చిన హామీని నెరవేరుస్తామని కాంగ్రెస్ నాయకులు స్పష్టం చేశారు. మీ నాయకుడు రెండు మూడు బ్రిడ్జిలు కట్టి అభివృద్ధి చేశాం అనుకోవడం మీ అవివేకానికి నిదర్శనమని,పదేళ్ల అధికారంలో ఉండి ఎవరి స్థాయిలో వాళ్ళు ఈ ప్రాంత ప్రజలను,ఈ ప్రాంత సహజ వనరులను దోసుకుని మీరు అభివృద్ధి చెందారే తప్ప ఈ ప్రాంత ప్రజలకు ఒరిగింది ఏమి లేదని దుయ్యబట్టారు. పదేళ్ల మీరు అధికారంలో ఉన్నప్పుడు గుర్తు రాని అభివృద్ధి, అధికారం చేయి జారాక గుర్తుకు వచ్చి రేపు స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్నాయి కాబట్టి మీ ఉనికి కాపాడుకోవాలి అని ప్రజలు మమ్ముల ఏడ మర్చిపోతారో అని రోడ్డెక్కి హడావిడి చేసినంత మాత్రాన ప్రజలు మిమ్ముల్ని నమ్మరని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ మల్క ప్రకాష్ రావు, యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ మండల రాహుల్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు గద్దం క్రాంతి, గ్రామ శాఖ అధ్యక్షులు కేసరపు చంద్రయ్య, సింగిల్ విండో డైరెక్టర్ ఒన్న తిరుపతి రావు, పెద్దతుండ్ల గ్రామ శాఖ అధ్యక్షుడు జక్కుల వెంకటస్వామి, మాజీ వార్డు సభ్యులు సదానందం, ఆడవాల పల్లి గ్రామ శాఖ అధ్యక్షులు అజ్మీర రాజు ,మాజీ ఎంపీటీసీ తిర్రి సమ్మయ్య , మాజీ ఉపసర్పంచ్ ఆడవాల మహేష్, మాజీ వార్డ్ సభ్యులు మేనం సతీష్, ఆకుల శ్రీనివాస్ , బండారి నర్సింగరావు, రావుల ఆంజనేయులు, బీర్నేని దుర్గాప్రసాద్, బూడిది రాజసమయ్య, పులిగంటి అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ట్స్ కళాశాలను సందర్శించిన కేయూ రిజిస్ట్రార్

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :
కాకతీయ విశ్వవిద్యాలయం నూతనరిజిస్ట్రార్గా ఇటీవల అధికార బాధ్యతలు చేపట్టిన తర్వాత మొట్టమొదటిసారిగా ఆచార్య రామచంద్రం శుక్రవారం ఆర్ట్స్ కళాశాలను సందర్శించారు. కళాశాల ప్రిన్సిపల్ ఛాంబర్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాలు కాలేజీలో నిర్వహించే కార్యక్రమాలను, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆర్ట్స్,సోషల్ సైన్స్ , కామర్స్ సైన్స్ విభాగాల అధిపతులు వారివారి విభాగాలలో ఉన్న సమస్యలను రిజిస్ట్రార్దృష్టికి తీసుకుపోయారు. అదేవిధంగా పార్ట్ టైం, కాంట్రాక్ట్ (ఒప్పంద) అధ్యాపకులు తమ సమస్యలను పరిష్కరించాలని, విశ్వవిద్యాలయంలోని వివిధ విభాగాలలో నిర్వహించే డిపార్ట్మెంటల్ కమిటీలలో ఆర్ట్స్ కళాశాల కాంట్రాక్ట్ అధ్యాపకులను కూడా సభ్యులుగా చేర్చాలని విన్నవించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరజ్యోతి మాట్లాడుతూ కళాశాలలో నిర్వహించే కార్యక్రమాలను ముఖ్యంగా విద్యాబోధన, సామాజిక సేవా కార్యక్రమాలు, పర్యావరణ, ఉద్యోగుల కొరత, తదితరాంశాలను రిజిస్ట్రార్ దృష్టికి తీసుకుపోయారు. రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రం స్పందిస్తూ కళాశాలలో ఉన్న సమస్యలను తమ పరిధిలో ఉన్న వాటిని పరిష్కరిస్తానని, తన పరిధిలోలేని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తానన్నారు. అనంతరం ఎంబీఏ విభాగం ప్రాంగణంలో మొక్కలునాటారు. ఇటీవల పెద్దపల్లిలో నెహ్రూ యువకకేంద్ర ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ పోటీలలో గెలుపొందిన ఆర్ట్స్ కళాశాల విద్యార్థులకు బహుమతులను సర్టిఫికెట్లను, బహుమతులను అందజేశారు. అనంతరం రిజిస్ట్రార్ను ఘనంగా సత్కరించారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రమేష్ వివిధ విభాగాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

జయశంకర్ వార్త

## ఘనంగా ఎస్ ఆర్ డిజి పాఠశాలలో కళా ప్రదర్శన

భూపాలపల్లి, ఫిబ్రవరి 07, ప్రభాతవార్త



భూపాలపల్లి పట్టణంలోని ఎస్ ఆర్ డి జి పాఠశాలలో ఘనంగా కళా ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా పాఠశాల డీజీఎం లక్ష్మణరావు ఏ శశిధర్ హజరయ్యారు . ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ ఎస్ఆర్ విద్యాసంస్థలు తెలంగాణతోపాటు ఆంధ్రప్రదేశ్ కర్ణాటక రాష్ట్రాలలో తమ సంస్థలు స్థాపించి ముందుకెళ్తున్నాయని తెలియజేశారు విద్యార్థుల ప్రతిభను వెలికి తీయటంలో భాగంగా కళ ప్రదర్శనను నిర్వహించడం జరిగిందని తెలియజేశారు .ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ దిడ్డి సంజయ్ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు విద్యార్థులు ప్రదర్శించిన రామాయణం ప్రదర్శనను కన్నుల పండువగా ప్రేక్షకులు వీక్షించారు.

## ద్విచక్ర వాహనం అదుపుతప్పి యువకుడి మృతి

చిట్యాల ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని ఇండియన్ పెట్రోల్ బంక్ లో పనిచేస్తున్న ఓ యువకుడు శ్రీనివాసరావు గురువారం రాత్రి ద్విచక్ర వాహనం అదుపుతప్పి అక్కడికక్కడే మృతి చెందాడు. గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రంలోని పెట్రోల్ పంపులో పనిచేస్తున్న చెవుల శ్రీనివాస్ రావు, ( 24) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, పల్నాడు జిల్లా మాచవరం గ్రామం, చెందిన యువకుడు గత రెండు సంవత్సరాలుగా చిట్యాల పెట్రోల్ బంక్ లో పనిచేస్తున్నాడు. కాగా తన పని నిమిత్తం చిట్యాల సెంటర్ కు మోటార్ సైకిల్ పై వెళ్లి, తిరిగి బంకు వైపు వస్తుండగా మార్గమధ్యన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద, తాను నడిపే మోటార్ సైకిల్ అదుపుతప్పి క్రిందపడగా తలకు తీవ్ర గాయాలై మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి చిన్నమ్మ చెవుల రూన్సీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, ధర్యాప్తు చేస్తున్నట్లు చిట్యాల ఎస్సై జి శ్రావణ్ కుమార్ తెలిపారు. పోస్టుమార్టం అనంతరం శవాన్ని మృతుడి స్వగ్రామానికి తరలించారు.

## ప్రారంభమైన మహా కుంభాభిషేక కార్యక్రమాలు

కాళేశ్వరం , ఫిబ్రవరి 7, ప్రభాతవార్త



కుంభాభిషేకం సందర్భంగా శుక్రవారం జరిగిన కార్యక్రమా లో ఉదయం 6 గంటలకు మేళతాళముల వేదమంత్రాలతో వేద పండితులు త్రివేణి సంగమం వద్దకు వెళ్లి 5 కలశములతో పవిత్ర గోదావరి జలములు తీసుకొని వచ్చి పూజలు నిర్వహించారు. మరియు ఉదయం 730 నిమిషాలకు గోపూజ గణపతి పూజలతో పూజా కార్యక్రమాలు ప్రారంభించడం జరిగినది. తిరిగి మధ్యాహ్నం 12:30 గంటలకు మహా నివేదన అనంతరం ఉచిత ప్రసాదం వితరణ. ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. సాయంత్రం 3 30 గంటల నుండి ప్రత్యేక పూజలు హోమములు జరుపబడినవి. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్ మహేష్ , మరియు వేద పండితులు అర్చకులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ కాపాడడం కోసమే కులగణన

### -మోకుదెబ్బ జిల్లా అధ్యక్షుడు ముంజాల రాజేందర్‌గౌడ్

మహబూబాబాద్ టౌన్,ఫిబ్రవరి7,(ప్రభాతవార్త):



రాష్ట్రంలో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్స్ కాపాడుకోవడానికే కుల గణన చేపట్టారని ఇది సమగ్ర కుల సర్వే కాదని అగ్ర కుల సర్వే అని మహబూబాబాద్ మోకుదెబ్బ జిల్లా అధ్యక్షుడు ముంజాల రాజేందర్‌గౌడ్ విమర్శించారు. శుక్రవారం స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఓసి జనాభా 6శాతం ఉండగా 13శాతానికి పైగా చూపిస్తున్నారని మండిపడ్డారు. గత 78సంవత్సరాల నుండి బీసిలని అన్ని ప్రభుత్వాలు మోసం చేస్తున్నాయని ఇకనైనా బీసిలు ఆధిపత్య కుట్రలను తిప్పికొట్టాలని అన్నారు. బీసిలు ఎస్సి, ఎస్టి, మైనార్టీలను కలుపుకొని రాజ్యాధికారం సాధించాలన్నారు. మండల కమిషన్, మురళీధార్ కమిషన్ 52శాతం బీసి జనాభా ఉందని చెప్పారని 2014లో 52శాతం ఉన్న బీసి జనాభా 2024లో 46శాతానికి ఎలా తగ్గుతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరల కుల గణన సర్వే పారదర్శకంగా నిర్వహించాలని ఆ తర్వాతనే స్థానికసంస్థల ఎన్నికలు జరుపాలని అన్నారు. గండి వీరేందర్‌గౌడ్, శ్రీధర్, జంపన్న, శ్రావణ్, శ్రీను, సతీష్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## 10న ప్రొఫెసర్ వెంకటరాజయ్య

### -స్టూటో జాక్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నామినేషన్

మహబూబాబాద్,ఫిబ్రవరి7,(ప్రభాతవార్త):



ఈ నెల 10న వరంగల్-ఖమ్మం-నల్గొండ జిల్లాల స్టూటో జాక్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రొఫెసర్ వెంకటరాజయ్య నామినేషన్ వేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్టూటో జాక్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నల్గొండ కలెక్టరేట్‌లో నామినేషన్ వేస్తున్నట్లు తెలిపారు. వివిధ ఉపాధ్యాయ సంఘాలు భారీగా తరలివచ్చి నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం కృషిచేస్తానని తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. గతంలో అనేక ఉద్యమాల్లో పాల్గొన్నానని అదే విధంగా ఎమ్మెల్సీగా గెలిపిస్తే చట్టసభల్లో ఉపాధ్యాయుల సమస్యలపై పోరాడుతానని అన్నారు.

## ఆపదలో ఆదుకునే వారికి కులమతాలు అడ్డుకాదు

### -బాధిత కుటుంబానికి 50వేల ఆర్థికసాయం చేసిన షకీల్

మహబూబాబాద్ టౌన్,ఫిబ్రవరి7,(ప్రభాతవార్త):

ఆపదలో ఆదుకునే వారికి కులమతాలు అడ్డురావని మహబూబాబాద్ జిల్లాకు చెందిన షకీల్ నిరూపించాడు. వివరాల్లోకి వెళితే మహబూబాబాద్ జిల్లాకు చెందిన విశ్రుత ప్రియాన్సీ అనే నాలుగు సంవత్సరాల పాపకు లక్షలాది రూపాయలు ఖర్చు చేస్తే తప్పా నయంకాని బోన్ మ్యారో ప్లాంటేషన్ వ్యాధి వచ్చింది. ఆమె తల్లిదండ్రులది బీద స్థితి, మరోపక్క తమ బిడ్డను ఎలాగైనా కాపాడుకోవాలని ఆవేదనతో తమకు ఉన్నదంతా ఖర్చు చేసి వైద్యం చేయిస్తున్నారు. తీవ్రమైన ఇబ్బందులు కూరుకుపోయిన ఆ కుటుంబ పరిస్థితిని గమనించిన పట్టణంలోని క్లాసిక్ కూలర్స్ హోంనీడ్స్ యజమాని మహ్మద్ షకీల్ మనవత్వంతో స్పందించి వారి కుటుంబానికి రూ.50వేల ఆర్థిక సాయం అందించారు. చిన్న పిల్లలు అల్లాతో సమానం అని ఆ అల్లా తనకు ఇచ్చిన దానిలో తనవంతు సహాయం చేసినట్లు తెలిపారు. ఈ పసిబిడ్డను కాపాడాలని ప్రార్థన చేసినట్లు తెలిపారు. ఆ చిన్నారిని ఆదుకునే వారు 9100213413 నెంబర్‌ను సంప్రదించి తమకు తోచినంత సహాయం చేయాలని కోరారు.



## ఎస్ఎఫ్ఐ సంఘానికి గుగులోతు సూర్యప్రకాష్ రాజీనామ

బయ్యారం,ఫిబ్రవరి7,(ప్రభాతవార్త):



ఎస్ఎఫ్ఐ సంఘానికి గుగులోతు సూర్యప్రకాశ్ రాజీనామ చేశారు. శుక్రవారం ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలను బహిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఎం పార్టీ కార్యదర్శి సాదుల శ్రీనివాస్ వ్యక్తిగత నిర్ణయాలతో కర్రగట్టి సంఘంలో చోటు ఇవ్వకుండా దూరం చేశారన్నారు. మహాసభలను బహిష్కరించిన అనంతరం ఫోన్ లాక్కొని సోషల్ మీడియాలో పోస్టులు పెట్టకూడదా చూశారని అయినా బెదిరిపోకుండా విద్యార్థి ప్రతినిధులతో వాకౌట్ చేసినట్లు తెలిపారు. గిరిజన జిల్లాలో గత కొంతకాలంగా విద్యార్థి ఉద్యమాల్లో చురుకుగా పనిచేస్తూ సంఘాన్ని బలోపేతం చేస్తుండగా సూర్యప్రకాష్‌పై వివక్ష చూపడం సరికాదన్నారు. ఈ మహాసభలో ఏకపక్షంగా కేవలం తమ తొత్తుగా వ్యవహరించే వారికి బాధ్యత అప్పగించడం గిరిజన నాయకునికి జరిగిన అవమానం అన్నారు. ఎస్ఎఫ్ఐ సంఘం బలోపేతం కోసం పనిచేస్తూ రాజీలేని పోరాటాలు నిర్వహిస్తూ అనేక కేసులను సైతం ఎదుర్కొని ఉద్యమాలు చేస్తుంటే లంబాడి వ్యతిరేకిగా ఉన్న సాదుల శ్రీనివాస్ వల్ల అనేక మంది లంబాడి ఉద్యమకారులు నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. లంబాడ గిరిజనులకు న్యాయం జరిగే వరకు తాము పోరాటాలు చేస్తూనే ఉంటామన్నారు.

## అర్హులైన పేదలందరికి పెన్షన్‌లు మంజూరు చేయాలి

మరిపెడ,ఫిబ్రవరి7,(ప్రభాతవార్త):

తెలంగాణ రాష్ట్రంలో అర్హులైన పేదలందరికి వృద్ధాప్య, వితంతు, వికలాంగుల, వృత్తిదారుల పెన్షన్‌లు తక్షణమే మంజూరు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు బాణాల రాజన్న డిమాండ్ చేశారు. శుక్రవారం మరిపెడ మండలంలోని తాళ్లఊకల్ గ్రామంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 13నెలలు గడిచినా ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలేదన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డు, అన్ని రకాల పెన్షన్‌లు మంజూరు చేయాలని, నిరుద్యోగ భృతి, ఇండ్ల స్థలాలు, కౌలు రైతులకు రుణాలు, దళితులకు అంబేద్కర్ అభయహస్తం, భూమిలేని వ్యవసాయ కార్మికులకు రూ.12వేలు ఎలాంటి షరతులు లేకుండా ఇవ్వాలని లేనియెడల ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కలంచర్ల ఐలయ్య, మల్లయ్య, నాగమ్మ, వీరమ్మ, గంగమ్మ, లచ్చమ్మ, రాములమ్మ, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## బయ్యారంలో అనధికార చికెన్‌షాపులతో కలుష్య ప్రభావం

### -కోళ్ల వ్యర్థాలను రోడ్డుపై వేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

### -పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి బానోత్ దేవేందర్

బయ్యారం,ఫిబ్రవరి7,(ప్రభాతవార్త):

బయ్యారం మండలంలో అనధికార చికెన్ షాపులతో కలుష్య ప్రభావం పెరిగిపోతుందని దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి బానోత్ దేవేందర్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ అనధికార చికెన్‌షాపులు నిర్వహిస్తున్న చికెన్‌షాపులను తక్షణమే సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. బయ్యారం నుండి మహబూబాబాద్ వెళ్లే ప్రధాన రహదారిపై చికెన్ వ్యర్థాలను వేయడం తీవ్ర సమస్యగా మారుతుందన్నారు. అనేక చికెన్ సెంటర్లు వ్యర్థాలను తగిన విధంగా నిర్వహించకుండా నిర్లక్ష్యంగా రహదారిపై పారవేయడంతో ఆ ప్రాంతంలో దుర్వాసన వస్తుందని దీంతో ప్రజలు అనారోగ్య బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ఆరోగ్యానికి తగిన ప్రాధాన్యత ఇచ్చి బాధ్యతలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పర్యావరణం మరింత కలుషితం కాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, స్థానిక అధికారులకు పిర్యాదు చేయాలని సూచించారు. సంబంధిత ప్రభుత్వ అధికారులు తక్షణమే వారిపై చర్యలు తీసుకొని సమస్యను పరిష్కరించాలని లేనియెడల ఆందోళన చెపడుతామన్నారు.

# మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం

## రెడ్డి సామాజిక వర్గాన్ని దూషించినవారిపై చర్యలు తీసుకోవాలి

బయ్యారం,ఫిబ్రవరి7,(ప్రభాతవార్త):



శాసన మండలి సభ్యులు తీన్మార్ మల్లన్న రెడ్డి సామాజిక వర్గాన్ని దూషించారని వారిపై చట్టరిత్య చర్యలు తీసుకోవాలని రెడ్డి సామాజిక వర్గ సభ్యులు మాజీ మరిపెడ వైస్ ఎంపిపి గాదె అశోక్‌రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక ఎస్సై సతీష్‌కుమార్‌కు డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక ఉన్నతమైన వృత్తిలో ఉన్న తీన్మార్ మల్లన్న పరుష పదజాలంతో రెడ్డి సామాజిక వర్గాన్ని దూషించడం సరికాదన్నారు. ఇటీవల వరంగల్ బిసి గర్జన సభలో రెడ్డి సామాజిక వర్గాన్ని దూషించడంపై మండిపడ్డారు. తీన్మార్ మల్లన్న పై కేసు నమోదు చేసి చట్టరిత్య చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సుధాకర్‌రెడ్డి, ఉపేందర్‌రెడ్డి, నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కమర్షియల్ పౌల్ట్రీ రైతులకు అవగాహన సదస్సు

మహబూబాబాద్ అగ్రికల్చర్,ఫిబ్రవరి7,(ప్రభాతవార్త):



మహబూబాబాద్ జిల్లాలోని పశువైద్య, పశు సంవర్ధకశాఖ కార్యాలయంలో శుక్రవారం కమర్షియల్ పౌల్ట్రీ రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పశు వైద్య, పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బి.కి కుమార్ మాట్లాడుతూ పక్క రాష్ట్రం మహారాష్ట్రంలో కోళ్ల ఫారాల్లో కోళ్లు చనిపోతున్నందున ఏవియన్ ఇన్‌ఫ్లుయంజా బర్డ్‌ఫ్లూపై తీసుకోవాల్సిన జీవ రక్షణ బాధ్యతల గురించి అవగాహన కల్పించారు. ఈ వ్యాధి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో కమర్షియల్ పౌల్ట్రీ రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా నూతన కమిటీ ప్రమాణస్వీకారోత్సవం

మరిపెడ,ఫిబ్రవరి7,(ప్రభాతవార్త):

మరిపెడ మున్సిపాలిటి కేంద్రంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానంలో ఎన్నుకోబడిన నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం శుక్రవారం ఉదయం ఘనంగా జరిగింది. ఆలయ శాశ్వత ఛైర్మన్, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి, వైస్‌ఛైర్మన్ నూకల అభినవ్‌రెడ్డి ఇంఛార్జ్ గంట్ల రంగారెడ్డి, కార్యదర్శి, కోశాధికారి ఉల్లి శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు ఉప్పల నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, బోనగిరి సత్యనారాయణ, కృష్ణమూర్తి, వెంకటనర్సయ్య, రూప్లానాయక్, నర్సింహరెడ్డి, మురళి, కృష్ణమూర్తి, వేణుగోపాల్‌రెడ్డి, బాబురావు, నాగేశ్వరరావు, విద్యారాణి, దిలీప్ కుమార్ లచే ఆలయ అర్చకులు సుదర్శన్ బట్టార్ ప్రమాణస్వీకారం చేయించారు. స్నేహ యూత్ అధ్యక్షులు నూకల అభినవ్‌రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై శుభాకాంక్షలు తెలిపారు. రామ సహాయం సురేందర్‌రెడ్డి నిర్ణయం మేరకు కమిటీని నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ హైందవ ధర్మాన్ని కాపాడుతూ ఆలయ అభివృద్ధికి పాటుపడుతామని తెలిపారు.

# ఉపాధ్యాయులు ఫుల్లు.. విద్యార్థులు నిల్లు..!

**ప్రభుత్వ పాఠశాలలపై కొరవడుతున్న పర్యవేక్షణ**

**మూత"బడి" పోనున్న ప్రభుత్వ పాఠశాలలు..**

**ప్రైవేటు వైపు మొగ్గు**

ప్రభాతవార్త,నర్సింహులపేట,

విద్యార్థుల సంఖ్యను పెంచి..ప్రభుత్వ పాఠశాలలకు పూర్వ వైభవం తీసుకురావాల్సిన ఉపాధ్యాయులు విద్యార్థుల హాజరు శాతాన్ని మాత్రం పెంచలేకపోతున్నారు.దీంతో ప్రభుత్వ పాఠశాలలు మూత"బడే"పరిస్థితి నెలకొంది.జూన్ నెలలో పాఠశాలలు ప్రారంభించి బడి బాట కార్యక్రమం నిర్వహించినా..అరకొర విద్యార్థులే చేరారు.ఇప్పుడా ఆ విద్యార్థుల శాతం కూడా తగ్గిపోవడంతో ప్రభుత్వ పాఠశాలలు వెల వెల బోతున్నాయి.విద్యార్థులతో నిండాల్సిన ప్రభుత్వ బడులు ఉపాధ్యాయులతో నిండుతున్నాయి.. పట్టుమని పదిమంది విద్యార్థులు లేని బడుల్లో ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో ఉంటున్నారు.ఈ విధంగా విద్యా వ్యవస్థ కొనసాగితే ప్రభుత్వ



బడులను మూసివేయాల్సిన పరిస్థితి నెలకొంటుందని పలు విద్యార్థి సంఘాలు,పలు ఉపాధ్యాయ సంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. ప్రభుత్వం సౌకర్యాలను అందిస్తున్నా హాజరు శాతం పెరగడం లేదుప్రభుత్వం అందించే ఉచిత దుస్తులు..మధ్యాహ్న భోజనం అన్ని రకాల సౌకర్యాలు కల్పించినా విద్యార్థుల శాతం పెంచకపోవడంతో రాబోయే రోజుల్లో సర్కార్ కొలువు కోసం ఆశలు పెట్టుకున్న నిరుద్యోగ యువత భవిష్యత్తు ప్రశ్నార్థకే అవుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నర్సింహులపేట మండలంలోని పాఠశాలలు మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలంలో 34 ప్రాథమిక పాఠశాలలు 10 ప్రాథమికోన్నత పాఠశాలలు 02 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి.. వీటిలో ఆంధ్రప్రభ పరిశీలన చేయగా.. కొరవడిన ఉన్నతాధికా రుల పర్యవేక్షఅమీర్యతండాలో ఒకే విద్యార్థి ఒకే ఉపాధ్యాయుడు ఉన్నారు.ఇదే పాఠశాలకు ఒక ప్రధానోపాధ్యాయులు ఒక ఉపాధ్యాయుడు ఉంటే అందులో హెచ్ఎం లీవ్ లోనే ఉన్నారు.వస్రం తండాలో ముగ్గురు విద్యార్థులకు.. ఇద్దరు ఉపాధ్యాయులు.ఇది ఇలా ఉండగా ఒకరు సెలవులో ఉన్నారు.లోక్యతండాలో ముగ్గురు ఉపాధ్యాయులు ఉండగా ముగ్గురు విద్యార్థులు ఉన్నారు..ఇలా సగం పాఠశాలల్లో నలుగురు ముగ్గురు ఉపాధ్యాయులు.. నలుగురు ముగ్గురు విద్యార్థులతో విద్యాభ్యాసం కొనసాగిస్తున్నారు.. ప్రభుత్వ నిబంధనల ప్రకారం..కనీసం 20మంది విద్యార్థులకు ఒక ఒక ఉపాధ్యాయుడు ఉండాల్సిన అవసరం ఉంది.విద్యార్థుల హాజరు శాతం లేకపోవడంతో ముగ్గురు ఉపాధ్యాయులకు ముగ్గురు విద్యార్థులే ఉంటున్నారు..

## నెహ్రూ యువజన కేంద్రం ఆధ్వర్యంలో క్రీడల నిర్వహణ

చిన్నగూడూరు,ఫిబ్రవరి7,ప్రభాతవార్త

చిన్నగూడూరు మండలంలోని మంచతండా గ్రామపంచాయతీ ఆవరణలో నెహ్రూ యువజన కేంద్రం ఆధ్వర్యంలో ఫిబ్రవరి 10, 11తేదీల్లో క్రీడలు నిర్వహించడం జరుగుతుంది. నెహ్రూ యువజన కేంద్రం వరంగల్ జిల్లా అధికారి చింతల అన్వేష్, సూపరింటెండెంట్ బానోత్ దేవిలాల్ ఆదేశాల మేరకు ఈ క్రీడల పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండల పరిధిలోని యువకులు ఈ క్రీడల్లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. క్రీడలకు సంబందించిన పూర్తి వివరాలకు ధరావత్ రాజేందర్‌నాయక్ 7989730534నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

## లైసెన్స్ లేకుండా ధాన్యం వ్యాపారం చేస్తే కఠిన చర్యలు

**-ఇల్లందు మార్కెట్ కమిటీ సెక్రటరీ నరేష్**

బయ్యారం,ఫిబ్రవరి7,ప్రభాతవార్త:



లైసెన్స్ లేకుండా ధాన్యం కొనుగోలు చేయరాదని ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి ఇ.నరేష్ అన్నారు. శుక్రవారం మండలంలోని వ్యవసాయ మార్కెట్ చెక్‌పోస్టును, కొత్తపేట, గంధంపల్లి పంచాయతీ పరిధిలో వ్యవసాయ మార్కెట్ లైసెన్స్ కలిగిన వ్యాపారస్థుల లావాదేవీలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బయ్యారం మండలం నుండి 2023-24సంవత్సరంలో 23.29లక్షలు ఉండగా 2024-25జనవరి మాసం వరకు 23.33లక్షలకు చేరి ధాన్యం ద్వారా సెస్ వచ్చినట్లు తెలిపారు. 72.78శాతం వృద్ధిరేటు సాదించినట్లు తెలిపారు. లైసెన్స్ కలిగిన వ్యాపారులు కొనుగోలు వివరాలను రిజిస్టర్ ద్వారా నమోదు చేసుకోవాలని సూచించారు. మార్కెట్ సూపర్‌వైజర్, పాల్గొన్నారు.

## హైస్కూల్ విద్యార్థులకు క్రీడా సామాగ్రి పంపిణీ

బయ్యారం,ఫిబ్రవరి7,ప్రభాతవార్త:

విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడా ముఖ్యమని సిఐ రవికుమార్ అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ బాలుర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు క్రీడా సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివాలని, చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తిరుపతి, ప్రధానోపాద్యాయులు దేవేంద్రచారి, ఉపాద్యాయ బృందం, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్న నోరు అదుపులో పెట్టుకో..

**-రెడ్డిల జోలికి వస్తే సహించేది లేదు**

**-రెడ్డిజాగృతి మండల అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్‌రెడ్డి**

బయ్యారం,ఫిబ్రవరి7,ప్రభాతవార్త:

రెడ్డి జాగృతిని విమర్శించిన చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్నపై చట్టరిత్య చర్యలు తీసుకోవాలని రెడ్డి జాగృతి మండల అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం మండలకేంద్రంలో తీన్మార్ మల్లన్న దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మత తారతమ్యం లేకుండా తీన్మార్ మల్లన్నను ఎమ్మెల్సీగా గెలిపిస్తే రెడ్డిలపై అక్కసు కక్కుతున్నాడన్నారు. బిసి నినాదం ఎత్తుకొని వర్గాల మద్య చిచ్చు పెడుతున్నాడని ఆరోపించారు. తీన్మార్ మల్లన్న నోరు అదుపులో పెట్టుకోవాలని, రెడ్డిల జోలికి వస్తే సహించేది లేదని హెచ్చరించారు. వెంటనే మల్లన్న మాటలు వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సూరం సుధాకర్‌రెడ్డి, సోమిరెడ్డి, కళింగరెడ్డి, రామకృష్ణరెడ్డి, రమేష్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, ఉప్పల్ రెడ్డి, కృష్ణరెడ్డి, ప్రకాష్‌రెడ్డి, నారాయణరెడ్డి, ఉపేందర్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, సుమన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తండేల్ సినిమా అసోసియేట్ డైరెక్టర్‌కు అభినందనలు

కురవి,ఫిబ్రవరి7,ప్రభాతవార్త:

మండలకేంద్రంలోని కొదుమూరి వెంకటేశ్వర్లు-నాగమణి దంపతులు చిన్న కుమారుడు కొదుమూరి శ్రీనాథ్ నేడు విడుదల అయ్యే తండేల్ సినిమాకు అసోసియేట్ డైరెక్టర్‌గా పనిచేశాడు. దీంతో ఒక్కో మెట్టు ఎక్కుతూ అసోసియేట్ డైరెక్టర్ స్థాయికి చేరుకోవడంతో శుక్రవారం మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్ రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు. మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు అంబటి వీరభద్రం, అవిరె మోహన్‌రావు, బాలగాని శ్రీనివాస్, రాజేంద్రకుమార్, కొర్ని అనిల్, శ్రీధర్, మంగిలాల్, వీరన్న, లింగనాయక్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## హెర్బల్ హెల్తుకేర్ సెంటర్ ప్రారంభం

నెల్లికుదురు,ఫిబ్రవరి 7, ప్రభాతవార్త



మండల కేంద్రంలో హెర్బల్ న్యూట్రీషన్ హెల్తుకేర్ సెంటర్‌ను మానుకోట బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు ఎదెళ్ళ యాదవరెడ్డితో కలిసి మాలమహానాడు జాతీయ కార్యదర్శి అశోద బాస్కర్ శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ....హెర్బాలైప్ న్యూట్రీషన్ ఉత్పత్తులు సహాజ మూలికలు,యాంటి ఆక్సిడెంట్లు, విటమిన్లు,ఖనిజాలు,ఆహార ఫైబర్‌లతో తయారు చేయబడి శరీరానికి అవసరమైన పోషకాలు పొందటానికి ఎంతో ఉపయోగపడ్తాయన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు వరిపెల్లి ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య కేంద్రాలను హెల్తు డైరెక్టర్ పరిశీలన

నెల్లికుదురు/ఇనుగుర్తి,ఫిబ్రవరి 7, ప్రభాతవార్త



స్టేట్ పబ్లిక్ హెల్తు డైరెక్టర్ రవీందర్‌నాయక్ జిల్లా ఆరోగ్యశాఖ అధికారి డా.మురళిధర్‌తో కలిసి ఇనుగుర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని,నెల్లికుదురు మండలంలోని నైనాల సబ్‌సెంటర్ ఆరోగ్య కేంద్రను శుక్రవారం సందర్శించి పరిశీలించారు.సందర్శనలో బాగంగా పిఎచ్‌సీలోని ఫార్మసీ ల్యాబ్,రోగుల బెడ్సు,కేంద్ర హెల్తు స్కీంల వైద్యంపై ప్రజలకు అందుతున్న వైద్యం విధానం,అస్పత్రులకు కావల్సిన సిబ్బంది వివరాలు,పరిసరాలను పరిశీలించి పలుసూచనలు సలహాలు అందించారు.అయా కార్యక్రమాల్లో నెల్లికుదురులో డాక్టర్లు శారథ,రమ్య ఇనుగుర్తిలో డిప్యుటి డిఎంఎచ్ఓ ప్రమీలరావు,జిల్లా ప్రోగ్రామం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యతతో కూడిన భోజనాన్ని అందించాలి

నర్సింహులపేట,ఫిబ్రవరి 7, ప్రభాతవార్త



విద్యార్దుల కు నాణ్యతతో కూడిన భోజ నాన్ని అందించాలని స్దానిక తమశీల్దార్ నాగరాజు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎస్సీ,బిసి గురుకుల సంక్షే మహస్టల్ల ను ఆకస్మీకంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ....విద్యార్దులకు తప్పనిసరిగ్గా ప్రభుత్వ మెను ప్రకారం నాణ్యతతో కూడిన భోజనాన్ని అందించాలని,ఏమాత్రం తేడా వచ్చినా చర్యలుంటాయని హెచ్చరించారు. అర్ఐ అఖిల్,వార్డెన్ నర్సయ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా మట్టితరలిస్తే కేసు : ఎస్సై సురేష్

నర్సింహులపేట,ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

ఏలాంటి అనుమతులు లేకుండా మట్టితరలిస్తే కేసులు నమోదు చేయడం జరుగుతుందని స్దానిక ఎస్సై సురేష్ హెచ్చరించారు.శుక్రవారం మండల కేంద్రంలో ఏలాంటి అనుమతులు లేకుండా గంగయ్యకుంట నుండి మట్టిని తరలిస్తున్న జెసిబి ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.

# గురుకులం విద్యార్థులకు అస్వస్థత

## తిన్న ఆహారం వికటించి విరేచనాలు
## గూడూరు సిహెచ్‌సిలో చికిత్స
## ఎమెల్యే, ఎమ్మెల్సీ సహా పలువురి పరామర్శ
## అప్రమత్తమైన అధికార యంత్రాంగం
## గురుకులంలో ప్రత్యేక వైద్యశిబిరం

*గూడూరు, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త*

మండలంలోని దామరవంచ గిరిజన గురుకుల విద్యాలయంలో పలువురు విద్యార్థులు అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చికిత్స చేయించుకుంటున్న సంఘటన మండలంలో కలకలం రేపింది. ఈ సంఘటనతో అధికార యంత్రాంగం ఒక్కసారిగా అప్రమత్తవమైంది. పలువురు విద్యార్థులు గురువారం అర్ధరాత్రి నుండి వాంతులు, విరేచనాలతో అస్వస్థతకు గురి కాగా గురుకులం ఎఎన్ఎం ప్రాథమిక చికిత్స అందించినప్పటికీ ఫలితం లేకపోవడంతో కొందరిని గూడూరు సిహెచ్‌సికి తరలించి చికిత్స అందిస్తున్నారు. విషయం తెలుసుకున్న వెంటనే తహసిల్దార్ శ్వేత ఆసుపత్రిని సందర్శించి విద్యార్థులతో మాట్లాడగా ఎంపిడిఓ వీరస్వామి, ఎంపిఓ సత్యనారాయణలు గురుకులానికి వెళ్లి పరిస్థితిని సమీక్షించారు. విద్యార్థులు అస్వస్థతకు గురికావడానికి గల కారణాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈలోగా అధికారుల సూచన మేరకు అయోధ్యాపురం పిహెచ్‌సి వైద్యాధికారిణి యమున ఆధ్వర్యంలో గురుకులంలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేసి విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్య శిబిరం నిర్వహించే సమయానికి గూడూరు సిహెచ్‌సిలో సాయిప్రసాద్, రాహుల్, యాకుబ్, అనిల్ అనే విద్యార్థులు చికిత్స పొందుతున్నారు. కాగా వైద్యశిబిరంలో మరో 16 మంది విద్యార్థులు స్వల్ప అస్వస్థతకు గురై ఉన్నట్లు గుర్తించి వారికి చికిత్స అందించారు. స్టోర్, వంట సిబ్బందికి వైద్యాధికారిణి పలు జాగ్రత్తలు సూచించారు. కాగా గ్యాస్ట్రిక్ ఇరిటేషన్ కారణంగానే విద్యార్థులు అస్వస్థతకు గురైనట్లు వైద్యాధికారిణి యమున 'ప్రభాతవార్త' కు తెలిపారు. గురుకులం రెగ్యులర్ మెనూలో భాగంగా గురువారం ఉదయం బోండాలు, మధ్యాహ్న భోజనంలో బీన్స్ కర్రీ, రాత్రి సమయంలో బొబ్బెర గుగ్గిళ్లను విద్యార్థులకు ఆహారంగా అందించగా వాటిని తిన్న విద్యార్థుల్లో పలువురు అదేరోజు అర్ధరాత్రి నుండి కడుపునొప్పితో పాటు వాంతులు, విరేచనాలకు గురయ్యారు. అందులో తొలుత ఇద్దరు విద్యార్థులకు ఈ సమస్య తీవ్రంగా ఉండడంతో శుక్రవారం ఉదయమే గూడూరు సిహెచ్‌సికి తరలించారు. ఆ తర్వాత మరో ఇద్దరు విద్యార్థులను కూడా సిహెచ్‌సిలో చేర్చి చికిత్స అందించారు. ప్రస్తుతం సదరు విద్యార్థుల ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.


**పలువురి సందర్శనలు...పరామర్శలు..**

శుక్రవారం మండల పర్యటనలో ఉన్న మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ గురుకులం విద్యార్థులు అస్వస్థతకు గురైన విషయం తెలుసుకొని వారికి చికిత్స అందిస్తున్న స్థానిక సిహెచ్‌సికి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. తాను కూడా వారిని స్వయంగా పరీక్షించి వారి సమస్యను అడిగి తెలుసుకున్నారు. ఇదిలా ఉండగా మహబూబాబాద్ మాజీ ఎంపి మాలోతు కవిత, మాజీ ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్‌లు కూడా సిహెచ్‌సిని సందర్శించి చికిత్స పొందుతున్న గురుకులం విద్యార్థులను పరామర్శించారు. గురుకులాలు, ఆశ్రమ పాఠశాలలు, వసతిగృహాల్లో వెలుగు చూస్తున్న ఫుడ్ పాయిజనింగ్ సంఘటనలపై వారు ఘాటుగా స్పందించారు. ఇదిలా ఉండగా మహబూబాబాద్ ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు కూడా శుక్రవారం సాయంత్రం దామరవంచ గురుకులాన్ని సందర్శించి జరిగిన సంఘటనపై ఆరా తీసారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు విన్నారు. స్టోర్‌రూంను, వంట గదిని పరిశీలించారు. ఆహారం అందించడంలో నిర్లక్ష్యం కారణంగానే విద్యార్థులు అస్వస్థతకు గురైనట్లు ఆరోపించారు. ఇక గిరిజన గురుకుల విద్యాలయ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ లక్ష్మీనారాయణనాయక్, మండల ప్రత్యేకాధికారి శ్రీనివాసరావులు కూడా గురుకులాన్ని సందర్శించి సిబ్బందితో మాట్లాడి పరిస్థితిపై సమీక్షించారు. అస్వస్థతకు గురైన నలుగురు విద్యార్థులను శుక్రవారం రాత్రి వరకు సిహెచ్‌సిలోనే ఉంచి చికిత్స అందించారు.











## అటవీ అధికారుల ఆర్థిక సహాయం

*గంగారం ఫిబ్రవరి 07 ప్రభాతవా ర్త*

గంగారం మండల కేంద్రంలో బూర్క వారి గుంపుకు చెందిన మూడీగా విరస్వామి అటవీ శాఖలో బేస్ క్యా పు లో విధులు నిర్వహిస్తూ గత



కొన్నిరోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు,విరస్వామి నిరుపేద కుటుంబం కావడంతో విరస్వామికి ముగ్గురు కూతుర్లు ఉండగా వారికి అండగా గంగారం అటవిశాఖ అధికారి శ్రీనివాసన్ ఆధ్వర్యంలో రేంజి పరిధిలో ఉద్యోగస్తులు అందరూ కలసి ఒక్క లక్ష పన్నెండు వెయిల రూ,,చెక్కును వారి కుటుంబసభ్యులకు అందజేశారు,ఈ కార్యక్రమంలో, గ్రామ పెద్దలు,బూర్క వెంకటయ్య,యాదగిరి, డీఆర్వో లు,కారుణ నాయక్,సతీష్,ఎఫ్ ఎస్ ఓ లు,రామదాసు,వెంకటేశ్వర్లు,లక్ష్మణ్, ఎఫ్బీవోలు,సత్యం, విష్ణు,రమేష్,రాంబాబు, వెంకన్న,జ్యోతి, సుదీర్, ఫుసింగ్,జ్ఞానేశ్వర్,బేస్క్యాంపు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

## బి ఆర్ ఎస్ నుండి కాంగ్రెస్ లోకి

*కొత్తగూడ, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త*

మండలం లోని ఓటాయి గ్రామం నుండి టిఆర్ఎస్ పార్టీకి చెందిన చెన్నూరి సోమయ్య, చెన్నూరి విజయ్, పోలే రాజు ఆ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ మేరకు కొత్తగూడ లోని కాంగ్రెస్ పార్టీ



కార్యాలయం లో శుక్రవారం వీరికి ములుగు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు కుంజ కుసుమాంజలి సూర్య కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరబోయిన మొగిలి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోతు రూప్ సింగ్, ఓటాయి గ్రామ కమిటీ అధ్యక్షుడు పెండ్యాల సారంగపాణి,కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు బోగినేని ప్రశాంత్ రెడ్డి, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి నోముల ప్రశాంత్ యాదవ్, కొత్తగూడ మాజీ సర్పంచ్ మల్లెల రణధీర్, తురస దామోదర్ మండల యూత్ నాయకులు చొప్పరి కుమార్ కందుల సందీప్, ఎరుకల రాజ్ కుమార్,పున్నం కుమార్, సాయి, ఎల్ల య్యభాస్కర్ రెడ్డి, వెంకటేష్, పరుషరాములు పాల్గొన్నారు.

## అపార్ నమోదు సకాలంలో పూర్తి చేయండి

*కొత్తగూడ ఫిబ్రవరి 7 ప్రభాత వార్త*

పాఠశాలలలో విద్యార్థుల భవిష్యత్తుకు ఉపయోగపడే అపార్ అత్యంత ప్రధానమైనదని,మండల విద్యాధికారి గుమ్మడి లక్ష్మినారాయణ అన్నారు. కొత్తగూడ మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ క్రీడా పాఠశాలలో శుక్రవారం ప్రధానోపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎం ఈ వో మాట్లాడుతూ..ప్రతి విద్యార్థి తల్లి లేదా తండ్రి ఆధార్ తో... విద్యార్థి ఆధార్ అనుసంధానం చేయాలన్నారు. ఈ ప్రక్రియ పూర్తయినపుడే... విద్యార్థికి అపార్ నంబర్ కేటాయించబడుతుందన్నారు. అదే విదంగా విద్యార్థుల ప్రతిభకు సంబంధించిన గ్రేడింగులను సకాలంలో ఆన్లైన్ లో నమోదు చేయాలన్నారు. అదే విదంగా విద్యార్థులలో సామర్థ్యాలు పెంచేందుకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు విష్ణువర్ధన్, ఆశ్రమ ఉన్నత బాల బాలికల ప్రధానోపాధ్యాయులు సారయ్య, రవీందర్ రెడ్డి, గాంధీనగర్ గురుకుల ప్రిన్సిపాల్ కల్పన, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎంఆర్సీ సిబ్బంది సరిత, ఉపేందర్, వెంకన్న,అశోక్ పాల్గొన్నారు



## పట్టణ ప్రజలు అభివృద్ధికి సహకరించాలి

*ఆలేరు ఫిబ్రవరి 7 ప్రభాతవార్త*

ఆలేరు నగర పురపాలక సంఘం ప్రజలు నివాస గృహములు, వాణిజ్య గృహముల యజమానులు సకాలంలో ఇంటి పన్నులు, నల్ల బిల్లులు, వృత్తి వ్యాపార లైసెన్సులు, చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించగలరని కమిషనర్ బి శ్రీనివాస్ కోరారు. శుక్రవారం పట్టణం లో వ్యాపార సముదాయముల షాపుల యజమానులతో వృత్తి వ్యాపార లైసెన్సులు పొందగలరని వారికి అవగాహన కల్పించరు..వారి వెంట మేనేజర్ బి.జగన్ మోహన్, యు. శారద జూనియర్ అసిస్టెంట్లు మరియు వార్డ్ ఆఫీసర్లు ఉన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు నమూనా ప్రారంభం

### నెరవేరనున్న పేదల సొంతింటి క ల

*కొత్తగూడ ఫిబ్రవరి 7 ప్రభాత వార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ లను ప్రజలపాలన భాగంగా ప్రతి పేదవాడికి సొంతంటీ ని నిర్మిస్తామని అనే నినాదంతో ఎన్నికలో గెలిచిన కాంగ్రెస్ పార్టీ అందుకు అనుగుణంగా ప్రజా పాలన సాగిస్తుంది.. అందులో భాగంగా శుక్రవారం రోజు కొత్తగూడ మండలం కేంద్రం లోని ఎంపీడీఓ కార్యాలయ ప్రాంగణంలో హౌసింగ్ ఏ ఈ లు జగదీశ్ , లాలసాబ్ మండల అధికారుల కలిసి ఇందిరమ్మ ఇల్లు నమూనా కు ముగ్గు పోయడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య తెలిపారు. ఆయన మాట్లాడుతు పేద ప్రజలు ఎన్నాళ్ళుగానో ఎదురుచూసిన ఇందిరమ్మ ఇండ్లు త్వరలో గ్రామ గ్రామన ప్రారంభం జరుగుతయాని అన్నారు.ఈ కార్యక్రమం లో టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ చల్ల నారాయణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షులు బోయినేని ప్రశాంత్ రెడ్డి. మాజీ సర్పంచ్ మల్లెల రణధీర్,కాంగ్రెస్ పార్టీ జిల్లా యూత్ సెక్రటరీ నోముల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



# మార్కెట్‌లో అవస్థలు పడుతున్న రైతులు

**-పంట పండించడం ఒక ఎత్తు అయితే విక్రయించడం మరో సవాలు**

**-ఈనామ్ లాట్ ఐడి కోసం రైతుల పడిగాపులు**



మహబూబాబాద్,ఫిబ్రవరి7,ప్రభాతవార్త: రైతులు ఆరుగాలం కష్టించి పంటను పండించిన తర్వాత ఆ పంటను విక్రయించాలంటే వారికి సవాలుగా మారుతుంది. మార్కెట్‌కు వచ్చిన మొదలు డబ్బులు చెతికందేవరకు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొవాల్సి వస్తుంది. వివరాల్లోకి వెళితే శుక్రవారం మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్‌లో రాత్రిపూట మార్కెట్‌కు రైతులు తమ సరుకులను తెచ్చి ఉదయం లాట్ ఐడి కోసం పడిగాపులు పడాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెల్లవారుజామున క్యూ లైన్‌లో నిలబడితే 9గంటల వరకు లాట్ ఐడి వస్తుందని ఆ ఐడి ద్వారా వ్యాపారులు సరుకులను కొనుగోలు చేస్తారు. ఐడి లేకుండా అట్టి సరుకును వ్యాపారులు కొనుగోలు చేయరని రైతులు చెబుతున్నారు. లాట్ ఐడి కొరకు రెండు,మూడు గంటలు ఎండలో నిలబడాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోజుకు వందల మంది రైతులు వచ్చే మార్కెట్‌లో ఆపరేటర్లు కేవలం ఇద్దరు మాత్రమే ఉండడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని అంటున్నారు. ఈ సీజన్ కావడంతో రోజుకు వందలాది మిర్చి, పత్తి, ఇతర అపరాల బస్తాలు మార్కెట్‌కు వస్తున్నాయని దీంతో సరిపడా మార్కెట్ సిబ్బంది లేకపోవడంతో గంటలకొద్ది క్యూలైన్‌లో నిలబడాల్సి వస్తుందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మార్కెట్‌లో సిబ్బంది లేక అర్హత లేనివారు ఈనామ్ లాట్ ఇవ్వడం వల్ల కొన్ని తప్పిదాలు జరుగుతున్నాయని రైతులు ఆరోపిస్తున్నారు. దీనిపై మార్కెట్ అధికారులు చొరవ తీసుకొని సమస్యను పరిష్కరించాలని రైతులు కోరుతున్నారు. సంబంధిత అధికారులు నూతన ఉద్యోగులను నియమించి రైతులకు అందుబాటులో ఉండేలా చూడాలని రైతులు కోరుతున్నారు.

# ఉపాధిహామీ పనుల్లో నిర్లక్ష్యం వహించరాదు

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



ఉపాధిహామీ పనుల్లో కూలీల సంఖ్య పెంచాలని, అలాగే పనుల్లో నిర్లక్ష్యం వహించకుండా లక్ష్యాలను పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా పేర్కొన్నారు. శుక్రవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ఉపాధిహామీ పనులు, నర్సరీలపై ఏపీఓలు, సీఓలు, ఈసీలతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధిహామీ పనులను నాణ్యతతో చేయించాలని, ఈనెల 15లోగా ప్రస్తుత ఆర్థికసంవత్సర ఉపాధిహామీ పనుల్లో వేగంపెంచి, త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. అలాగే జాబ్‌కార్డు ఉన్న ప్రతిఒక్కరికీ వందరోజుల పనిదినాలతో ఉపాధిహామీ పనులు కల్పించాలన్నారు. జిల్లాలో ఈఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన పని రోజుల లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. నర్సరీలలో విత్తనాలు నాటాలని, వాటికి నిత్యం నీటిని అందిస్తూ మొక్కలను పెంచాలని, రోడ్డుకు ఇరువైపులా మొక్కలను నాటాలని, వాటి సంరక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని, గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న బోరు బావులు, కాక్‌పిట్స్, మురుగు కాలువల వ్యవస్థ, తదితరాలపై ఉపాధిహామీ పనులను వెంటనే పూర్తిచేయాలని తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో డీఆర్డీఏ వసంత, అడిషనల్ డీఆర్డీఏ చంద్రశేఖర్, టీఏలు, ఎఫ్ఏలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# 30మంది సిబ్బందికి షోకాజ్ నోటీసుల జారీ

**- సమాయానికి అనుగుణంగా హాజరుకావాలి**

**-జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



ప్రతీ ఉద్యోగి సమయపాలన తప్పనిసరిగా అనుసరించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు. శుక్రవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మొదటి అంతస్తులో గల సమాచార పౌరసంబంధాలశాఖ, విద్యాశాఖ, ఉద్యాన వనశాఖ, పంచాయతీశాఖ, మత్స్యశాఖ, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమశాఖ, పట్టణ ప్రణాళికశాఖ, సహకార శాఖ, చేనేత జౌళిశాఖ, వైద్యారోగ్యశాఖ, వ్యవసాయశాఖ, ముఖ్యప్రణాళిక శాఖ, ఖజానాశాఖ, గ్రామీణాభివృద్ధి శాఖలను జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా సందర్శించి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిబ్బంది హాజరు రిజిస్టర్‌లను క్షుణ్ణంగా పరిశీలించి, హాజరు రిజిస్టర్‌లలోని ఆయా శాఖల సిబ్బంది పేర్లను చదువుతూ వచ్చారా? లేదా? అని తెలుసుకున్నారు. మొత్తం ఎంత మంది సిబ్బంది..? అలాగే కార్యాలయానికి రాని వారి గురించి ఆరా తీశారు. ఈ నేపథ్యంలో సమయపాలనను తప్పనిసరిగా అనుసరించాలని, సిబ్బంది కదలికల రిజిస్టర్‌ను నిర్వహించాలని, హాజరు రిజిస్టర్‌లను సక్రమంగా అమలు చేయాలని, సెలవు లేఖ ఖచ్చితంగా ఇవ్వాలని, సమయానికి కార్యాలయానికి వచ్చి హాజరు రిజిస్టర్‌లలో మొదట సంతకం చేయాలని, నిబద్ధత, అంకితభావంతో బాధ్యతాయుతంగా మెలగాలని, కార్యాలయాల్లో ఎప్పటికప్పుడు పరిశుభ్రత చర్యలు పాటించాలని అధికారులు, సిబ్బందికి సూచించారు. అదే విధంగా సమాచారం లేకుండా, సమయపాలన పాటించకుండా ఆయా శాఖల నుంచి మొత్తం 30మంది గైర్హాజరు అయ్యారని, కార్యాలయానికి రాని వారందరికీ షోకాజ్ నోటీసులు జారీ చేయాలని కలెక్టరేట్ ఏఓను ఆదేశించారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట కలెక్టరేట్ ఏఓ మన్సూర్, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో

నర్సంపేట, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త



మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో పట్టణంలోని బాలికల పాఠశాలలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా పిల్లల మానసిక ఉల్లాసం కోసం ఆటల పోటీలు, జిల్లా మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ పావని, జెండర్ స్పెషలిస్ట్ హర్షిత పాఠశాల యాజమాన్యం సహకారంతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిడిపివో మధురిమ, హాజరై ఆటల పోటీలు ప్రారంభించి విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ కాంతారావు, సూపర్‌వైజర్ రమా, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థినీలు పాల్గొన్నారు.

# బాలవికాస సేవలు సమాజానికి స్ఫూర్తిదాయకం

**-ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి**

సంగెం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త




బాలవికాస సేవలు సమాజానికి స్ఫూర్తిదాయకమని పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి కొనియాడారు. సంగెం మండల పరిధిలోని తీరాజుపల్లి గ్రామంలో స్థానిక గ్రామప్రజల సహకారంతో బాలవికాస ఆధ్వర్యంలో నిర్మించిన వెయ్యిలీటర్ల కెపాజిటి గల మినరల్ వాటర్ ప్లాంట్‌ను శుక్రవారం రోజున ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ బాలవికాస కేంద్ర సేవలు సమాజానికి స్ఫూర్తిదాయకమని గత 47 సంవత్సరాల నుండి బాలవికాస సంస్థ సమాజాభివృద్ధిలో పాల్గొంటూ నాలుగు రాష్ట్రాల్లో విస్తరించడం హర్షించదగ్గ విషయమని వారి సేవలు యావత్ దేశానికే మరింత సేవా కార్యక్రమాలు చేపట్టి నిరుపేద వర్గాలకు చెందిన కుటుంబాలను చేరదీసి వారు జీవన మనుగడకు దోహదపడుతూ ఆదర్శంగా నిలువాలని ఆయన బాలవికాస యాజమాన్యానికి విజ్ఞప్తి చేశారు. బాలవికాస కేంద్రం వారు చేపడుతున్న అభివృద్ధి సేవా కార్యక్రమాలకు ప్రజలు చేయూతనివ్వాలని, వారి సేవలను పల్లె, పట్టణ వాసులు సద్వినియోగం చేసుకున్నప్పుడే బాలవికాస సంస్థ మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలతో ముందుకు వస్తుందని ఆయన తెలిపారు. 1994 నుండి గత ఉమ్మడి రాష్ట్రం నుండి నేటి తెలంగాణ రాష్ట్రం వరకు మూడు లక్షల మహిళా సంఘాలకు చిన్న కుటీర పరిశ్రమలకు ఆర్థిక సహకారం అందించిన ఘనత బాలవికాస కేంద్రానికే దక్కుతుందని, అంతేగాక వ్యవసాయ రంగంలో రైతులు అధిక దిగుబడులు సాధించడానికి బాలవికాస సంస్థ కీలకమైన సేవలు అందించడం అభినందనీయమని అన్నారు. బాలవికాస సంస్థ సమాజానికి అన్ని రంగాల్లో సామాజిక స్పృహతో కులమతాలకు రాజకీయ పార్టీలకు అతీతంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం సంస్థ నిర్వాహకుల కృషి వెలకట్టలేనిదని ఆయన వారిని అభినందించారు. పరకాల నియోజకవర్గంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని బాలవికాస నిర్వాహకులతో గత సంవత్సరాల నుండి వ్యక్తిగత అనుబంధం ఉందని సంస్థకు నా సహకారం ఎల్లప్పుడు ఉంటుందని ఆయన అన్నారు. తీగరాజుపల్లి గ్రామ ప్రజలే కాకుండా చుట్టుపక్కల ఉండేవారు కూడా నీటిసి సద్వినియోగం చేసుకోవడానికి మెంబర్‌షిప్ పొంది శుద్ధికరమైన మంచినీటిని వాడుకొని తమ ఆరోగ్యాలను కాపాడుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బాలవికాస ఎక్జిగ్యూటివ్ డైరెక్టర్ సింగారెడ్డిశౌరెడ్డి, ప్రోగ్రాం మేనేజర్ ఎ.మధుసూదన్‌రెడ్డి, ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఏరువ బాలమోహన్‌రెడ్డి, ఫీల్డ్ కోఆర్డినేటర్ బి.కిషన్, స్థానిక తాజా మాజీ సర్పంచ్ కరుజుగుత్త రమాగోపాల్, గ్రామ వాటర్ ప్లాంట్ కమిటీ అధ్యక్షుడు సోలగూడి ప్రమోద్, సంగెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చొల్లేటి మాధవరెడ్డి, ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ అచ్చ నాగరాజు, పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధులు జనగాం రమేష్, చాడ కొమురారెడ్డి, గీసుగొండ మండల మాజీ ఎంపిపి బొమ్మగాని సౌజన్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ అద్యక్షుడు కందికొండ వెంకన్న, జిల్లా పార్టీ మహిళా ఉపాధ్యక్షురాలు కరుజుగుత్త రమాదేవి, మండల పార్టీ నాయకులు మేడుపల్లి రమేష్, విలసాగరపు వెంకటేశ్వర్లు, నాంపల్లి రాంబాబు, సొసైటి డైరెక్టర్లు సొలగూడి భాస్కర్, వేల్పుల కుమారస్వామియాదవ్, నాయకులు ఇటుకాల వీరయ్య, కే.పెద్దగోపాల్‌రావు, ఇటుకాల సుమన్, సోలగూడి ప్రవీణ్, గుండ నాగమురళి, బత్తుల బక్కయ్య, బానోతు మోహన్‌నాయక్, స్థానిక నాయకులు రంగరాజు శ్యామ్‌సుందర్, కరుజుగుత్త చిన్నగోపాల్, రంగరాజు మహేష్‌చంద్ర(సన్ని) తదితర నాయకులు పాల్గొన్నారు.

